

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 29 అక్టోబర్ 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 250






6

## దళిత జాతికే కళంకం సునీల్ కుమార్!

- జగన్ రెడ్డికి ఊడిగం చేస్తున్నారు: ఎంఎస్ రాజు
- దళితజాతి పరువు తీస్తున్నారు: పీతల సుజాత
- జగన్ రెడ్డి కళ్లలో ఆనందం చూసేందుకే: కెఎస్ జవహర్
- ప్రతిపక్షాలపై సునీల్ ఫ్రస్టేషన్: ప్రతిభా భారతి
- సునీల్ మూల్యం చెల్లించక తప్పదు: పరసా రత్నం
- రాజారెడ్డి రాజ్యాంగం అమలు: ఆనందరావు
- ఆయన మానసిక స్థితి సరిగా లేదు: స్వామిదాసు
- అంబేద్కర్ రాజ్యాంగానికే అవమానం: ఎరిక్సన్ బాబు

### దళితులను ఊచకోత కోస్తున్న జగన్

దుర్మార్గాలపై పోరాటానికి సాధికార కమిటీలు



7

### చిన్నారి కిడ్నీ మార్పిడికి యుఎస్ఎ టిడిపి అండ

లోకేష్ చేతులమీదుగా రూ.15లక్షల ఆర్థికసాయం



5

### అనకొండల బండారం బయట పెట్టేందుకే

## టీడీపీ పోరుబాట



5

### దోపిడీ బయటపడుతుందనే

## టీడీపీ నేతల అడ్డగింత

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



5

### రుషికొండ వద్దకు వెళుతుంటే

## జగన్‌రెడ్డికి ఉలుకెందుకు?

శాసనమండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు



8

## టిడిపి పోరుబాటపై జగన్ రెడ్డి ఉక్కుపాదం

- విశాఖలో వందలాది పోలీసుల మొహరింపు
- సీనియర్ నేతల అరెస్టు, గృహనిర్బంధాలు



పోలీసువైఖరికి నిరసనగా వెంకన్న దీక్ష



4




రుషికొండ చూడటానికి
జగన్ ఎందుకు వెళ్ళనివ్వటం లేదు?
1. అక్రమ తవ్వకాలు చూడకుండా
2. భార్య కోసం కట్టే ప్యాలెస్ కనిపించకుండా
3. విశాఖ దొంగ స్వామి చెప్పిన వాస్తు కోసం
రుషికొండని మింగిన
అనకొండ

# సహజ వనరులను కొల్లగొట్టటంలో ఏ1 జగన్ రెడ్డి



# విక్టర్ ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి

● మచిలీపట్నంలో టీడీపీ శ్రేణుల ఆందోళన



మచిలీపట్నం (చైతన్యరథం) అక్టోబర్ 28: జాతిపిత మహాత్మ గాంధిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విక్టర్ ప్రసాద్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. మహాత్మ గాంధీపై ఇటీవల విక్టర్ ప్రసాద్ చేసిన వ్యాఖ్యాలకు నిరసనగా శుక్రవారం మచిలీపట్నంలో టీడీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. పట్టణంలో నిర్వహించిన ఆందోళనలో మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ, మాజీమంత్రి కొల్లు రవీంద్ర, గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షులు దుంది రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... భారతదేశ ప్రజల ఆరాధ్య దైవ్యం,జాతి ,కుల ,మత భేద భావాలూ లేకుండా చేసిన వ్యక్తి గాంధీ అని అహింస సిద్ధాంతంతో భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తిపై బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని, అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అడుగడుగునా ప్రజాస్వామ్యం మంటగులుస్తుందని, జాతిపితను అవమనించినా కనీసం పిర్యాదు తీసుకోలేదంటే రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చునన్నారు.

# వైసీపీ అరాచకాన్ని అడ్డుకుంటాం

● శాసనసభ్యులు గద్దె రామ్మోహన్



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 28: ఉత్తరాంధ్రలో వైకాపా నాయకుల ప్రకృతి వనరుల దోపిడి ఎక్కడ బహిర్గతమవుతుందోనని ప్రభుత్వం తెలుగుదేశం నాయకులను అక్కడికి వెళ్లనివ్వడంలేదని, ఎట్టి పరిస్థితుల్లోనైనా వైకాపా వారి అరచకాన్ని అడ్డుకుని తీరుతామని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 6వ డివిజన్ మారుతీనగర్‌లో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం పేద కుటుంబాలకు చెందిన కోరాడ శశి, షేక్. నాగూర్, దార లక్ష్మీలకు రూ.45 వేలు విలువ చేసే 3 తోపుడు బళ్లను సొంత నిధులతో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్నను విశాఖ వెళ్లకుండా నిలువరించడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనని, ప్రభుత్వం ఎన్ని అడ్డంకులను పెట్టినా వైకాపా నేతల ఉత్తరాంధ్ర అరాచకాన్ని ప్రజలకు వివరించి తీరుతామని తెలిపారు. బుద్దా వెంకన్నను విశాఖ వెళ్లకుండా గురువారం నాడు వందలాది మంది పోలీసులు ఆయన ఇంటిని చుట్టుముట్టి అడ్డుకోవడం దారుణమన్నారు. విశాఖ వెళ్లనివ్వాలని కోరుతూ బుద్దా వెంకన్న చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షకు సంపూర్ణ మద్దతిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల వద్దకు వెళ్లే అధికారం అన్ని రాజకీయ పక్షాలకు ఉంటుందని, అధికార పక్షానికి, ప్రతిపక్షానికి సమాన హక్కులుంటాయని అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం పేర్కొందని, అపుడే ప్రజలు ఇబ్బందులు చర్చకు వచ్చి, వాటికి పరిష్కారం లభిస్తుందన్నారు. వైకాపా తీరుపై ఉత్తరాంధ్ర ప్రజల నుంచే వ్యతిరేకత వస్తోందని, వారి దౌర్జన్యాలను ఎదుర్కోవలసినదిగా అక్కడి ప్రజలే కోరుకుంటున్నారని తెలిపారు. వారికి తెలుగుదేశం పార్టీ నేతృత్వం వహించి వైకాపా భూకబ్జాలను, వనరుల దోపిడిని అడ్డుకుని తీరుతుందని గద్దె రామమోహన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్, షేక్. భాషా, అమిర్నేని కరుణకుమారి, షేక్. మధార్ బీ, సీరా ప్రసాద్, సుబ్బారావు, వి.దుర్గారావు, పడాల వాసు తదితరులు ఉన్నారు.

# వైసీపీ నేతల ఆగడాలు చూస్తూ ఊరుకోవాలా?

● వినుకొండ ఘటనపై మండిపడ్డ జీ.వీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం) అక్టోబర్ 28: నూజెండ్ల మండలం ఉప్పలపాడు గ్రామంలో వేల్పిడ్డి పేరుతో బిసి కుటుంబానికి చెందిన మహిళను వైసీపీ అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారని, వైసీపీ నేతల ఆగడాలను ప్రశ్నించిన బాధిత మహిళ సోదరుడు... ప్రస్తుత వినుకొండ నియోజకవర్గ టిడిపి బీసీసెల్ అధ్యక్షుడు గోవిందరాజులను పోలీసుల చేత దాడి చేయించడం దారుణమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు మండిపడ్డారు. పోలీసుల దాడితో గాయపడి వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోవిందరాజులను శుక్రవారం జీ.వి.ఆంజనేయులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామంలో ఇళ్ల మధ్య నాలుగు సెంట్లు స్థలంలో వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం విడ్డూరంగా ఉందని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని పోలీసులు చేత దౌర్జన్యం చేయించడం దుర్మార్గమన్నారు. గోవిందరాజులు కుటుంబ సభ్యులు 30 ఏళ్లగా నివాసం ఉంటున్నారని గతంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇంటి పట్టాలు కాలిపోయాయని, బిసి మహిళా పేద కుటుంబాలను ఆదుకోవాల్సిన అధికారులు అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకులోనై దురాక్రమణ చేయటం, పోలీసులు ఆ కుటుంబంపై దౌర్జన్యం చేయటం అత్యంత దారుణమైన సంఘటనని అన్నారు. ఎటువంటి నోటీసులు లేకుండా అక్రమంగా దౌర్జన్యంగా ఖాళీ చేయించడం ఏమిటని ప్రశ్నించారు. భారీగా పోలీసు బలగాలను మోహరించి, టిడిపి బీసీ సెల్ నాయకులు గోవిందరాజులపై పోలీసులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడని, గతంలో ఆపరేషన్ జరిగిన గోవిందరాజులు పోలీసుల ఒత్తిడికి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని అన్నారు. ఉప్పలపాడు గ్రామంలో వైసీపీ నాయకులు ఆక్రమించిన భూములను వదిలేసి, బిసి మహిళ పేద కుటుంబాలు నివాసం ఉంటున్న నాలుగు సెంట్ల భూమిని దురాక్రమం చేయడం దుర్మార్గమని ఈ దుశ్చర్యం టిడిపి ఖండిస్తుందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు న్యాయపోరాటం చేస్తామన్నారు.

# 100 రోజులుగా పేదల ఆకలి తీరుస్తున్న జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట (చైతన్యరథం) అక్టోబర్ 28: జగ్గయ్యపేట పట్టణంలో గత 99 రోజులుగా తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ జగయ్యపేట పట్టణంలో ఎంతో మంది నిరు పేదల, కార్మికుల, గ్రామాల నుండి పట్టణానికి వివిధ పనులపై వచ్చిన వారి, విద్యార్థులు, అభాగ్యుల అందరి ఆకలి తీరుస్తూ నిర్విరామంగా నడుస్తున్న అన్నా క్యాంటీన్ శుక్రవారంతో 100 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంలో అన్నా కాంటీన్ వద్ద జగ్గయ్యపేట పురపాలక సంఘం మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, ఎస్.ఎస్.ఆర్ యూత్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్లో అన్న వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురాం పాల్గొన్నారు. ఉదయం బంగారు కోట్లు సెంటర్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ చేపట్టిన శ్రేణులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దొంతు చిన్న, నెట్టెం శివరాం, శ్రీరాం చిన్నబాబు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, ఆచంట సునీత, కన్నబోయిన రామలక్ష్మి ప్రసాద్, మల్లెల గాంధీ, గింజుపల్లి రమేష్, గట్టిటి దుర్గాప్రసాద్, షేక్ సత్తార్, గద్దం హుస్సేన్ (ఏసుబాబు), కానూరి కిషోర్, ఎలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, షేక్ ఖాసిం,వెలమాటి చంద్రమౌళి (దొరవారు), కళ్యాణం కృష్ణారావు, కొల్లి మార్షల్ స్టాలిన్,మాదుగుల సురేష్ కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, గెల్లా సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రను అడ్డంగా దోచుకుంటున్న జగన్‌రెడ్డి

● వాస్తవాలు బయటపడతాయనే టీడీపీ పోరుబాట అడ్డుకుంటున్న ప్రభుత్వం : చినరాజప్ప



పెద్దాపురం (చైతన్యరథం) అక్టోబర్ 28: ఉత్తరాంధ్ర సమస్యలపై ఈనెల 28 నుంచి చేపడుతున్న టీడీపీ పోరుబాట కార్యక్రమాన్ని సీఎం జగన్ వైసీపీ మంత్రులు అడ్డుకోవడం అప్రజాస్వామికమని మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. జగన్ అండ్ కో ఉత్తరాంధ్రను అడ్డంగా దోచుకుంటున్న వ్యవహారాలు బయటపడతాయనే ఈ కార్యక్రమాన్ని అడ్డుకుం టున్నారని రాజప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరుబాటకు బయలుదేరుతున్న టీడీపీ నేతలను నిర్బంధించడాన్ని బట్టి చూస్తే జగన్ అరాచకపాలక ఏవిధంగా సాగుతుందో స్పష్టమౌతుందన్నారు. ప్రశ్నించే గళాలపై జగన్మోహన్‌రెడ్డి పోలీసులతో చేయిస్తున్న దమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర పోరుబాటను విజయవంతం చేయాల్సిందిగా తెలుగుదేశం పార్టీ శ్రేణులకు రాజప్ప పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అరాచకాలకు అడ్డుకట్టు వేయాలి

● నూజివీడులో ఇంటింటికి మన ముద్దరబోయిన కార్యక్రమం

నూజివీడు (చైతన్యరథం) అక్టోబర్ 28: మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పట్టణంలోని 13వ వార్డు (గణేష్ టవర్స్ ఏరియా)లో పర్యటించారు. ప్రభుత్వ అరాచకాలు తెలియజేసేలా ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వ అరాచకంపై ప్రతి ఒక్కరూ తిరగబడాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసమే తాను ఈ కార్యక్రమం చేపటినట్లు ముద్రబోయిన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్, పట్టణ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మండ శ్రీను, కౌన్సిలర్ దాసరి స్వామి, గోల్లు దుర్గాదేవి, మాజి కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, కందుపల్లి చెన్నారావు, వేమూరి కృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తలపంటి రాజశేఖర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యణమదల సత్యనారాయణ (నాని), 13వ వార్డ్



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లాగు కుమార్ బాబు, 14 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు రాజు, కొడవటి భాస్కర్ రావు, మెదురి రంగారావు, మరీదు నాగేంద్ర రావు, షేక్ వజీర్, రాయి రంగారావు, షేక్ సుభాని, గోళ్ళ చింతలు, కాటూరి దుర్గాప్రసాద్, షేక్ మునాఫ్, షేక్ జిలానీ, పెంద్రా దుర్గారావు, కందోజి, తురక మాణిక్యాలరావు, తుమ్మలపల్లి అశోక్, ఆలూరి నాగేశ్వరరావు, నల్లిబోయిన కోటేశ్వరావు, కల్వకొల్లు కృష్ణ, వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో పతివాడ నారాయణ స్వామినాయుడు

నెల్లిమర్ల (చైతన్యరథం) అక్టోబర్ 28: వైసీపీ ప్రభుత్వంపై పతివాడ నారాయణస్వామినాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వమే తప్పు చేస్తే ఎలా? పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా నిర్మాణాలు చేపట్టడం దారుణం..". ఈ మాటలు నావి కాదు ప్రజా వేదిక కూల్చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ జగన్ రెడ్డిగారు పలికిన నీతి వ్యాఖ్యలు. మరి అదే నీతి రుషికొండ విషయంలో వర్తించదా? పచ్చని రుషికొండని బోడికొండగా మార్చడం పర్యావరణాన్ని దెబ్బతీయడం కాదా? జగన్‌రెడ్డి కోసం అక్కడ నిర్మాణాలు చేపట్టడం తప్పు కాదా?' అని పతివాడ నారాయణ స్వామినాయుడు ప్రశ్నించారు. శుక్రవారం చలో రుషికొండ కార్యక్రమానికి బయలుదేరిన టీడీపీ



శ్రేణుల్ని పోలీసులు అడ్డుకున్నారు. పతివాడ నారాయణస్వామి నాయుడును పోలీసులు అడ్డుకుని గృహ నిర్బంధం చేశారు. వైసీపీ అరాచకాలు బయటకు రాకుండా అడ్డుకోవాలని చూస్తోందని, అందులో భాగంగానే టీడీపీ శ్రేణుల నిరసనను అడ్డుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దోచుకోవడమే లక్ష్యంగా సాగుతోందని, దోపిడి పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరోసారి ఎమర్జెన్సీ వాతావరణం : కళా వెంకట్రావు



ఎచ్చెర్ల (చైతన్యరథం) అక్టోబర్ 28: జగన్‌రెడ్డి పాలన రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణాన్ని తలపిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్తరాంధ్ర పోరుబాటుకు వెళ్లకుండా ఆయనను పోలీసులు గృహనిర్బంధం చేశారు. దీనిపై కళా తన నివాసంలోనే నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎప్పుడో 1977లో దేశంలోనే ఒకసారి ఎమర్జెన్సీ ప్రకటించారని, మళ్లీ ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఏపీలో మరోసారి ఎమర్జెన్సీ అమలు చేస్తున్నారని మండిపడ్డారు. 2024లో ప్రభుత్వాన్ని, జగన్మోహన్‌రెడ్డిని ఓటనే రూపంలో బంగాళాఖాతంలో కలిపేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. విశాఖపట్నం ఒక అందాల నగరంగా ఉండేదని, కానీ వైసీపీ నేతల తీరు వలన విశాఖ నగరం పూర్తిగా కబ్జా కోరల్లో కూరుకుపోయిందన్నారు. ఇప్పటికే విశాఖలోని భూములను వైసీపీ అండ్ కో అక్రమించి దోచుకుంటున్నారని అన్నారు. వైసీపీ అరాచాక పాలనను ఎండగట్టేందుకే టీడీపీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పోరుబాటుకు పిలుపునివ్వడం జరిగిందని, కానీ పోలీసులు టీడీపీ నేతల నిరసనను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఉత్తరాంధ్రను దోచేస్తున్న వైనం ఎక్కడ బయట పడుతుందోననే భయంతోనే జగన్‌రెడ్డి టీడీపీ పోరుబాటను అడ్డుకుంటున్నారని ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యమాన్ని చేపట్టి తీరతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గృహ నిర్బంధంలో కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల (చైతన్యరథం) అక్టోబర్ 28: వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టీడీపీ ఏ కార్యక్రమం చేపట్టినా ప్రభుత్వం దాడులు చేసి నేతలను, శ్రేణుల్ని బలవంతంగా గృహ నిర్బంధంలో ఉంచుతోందని, తాజాగా టీడీపీ నేతలు చేపట్టిన చలో రుషికొండ కార్యక్రమాన్ని సైతం పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం వైజాగ్ పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి టీడీపీ శ్రేణుల్ని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. పోలీసుల చర్యలను ఖండిస్తూ కర్రోతు బంగార్రాజు తన నివాసంలోనే నిరసన దీక్ష చేపట్టారు. జగన్ ప్రభుత్వం తన అరాచకాల్ని ప్రశ్నిస్తున్న వారిని పోలీసులతో గొంతునొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుద్ధా వెంకన్న నిరవధిక దీక్షకు నేతల మద్దతు



● రెండో రోజు కొనసాగిన నిరసన దీక్ష

విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 28: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విశాఖలో తలపెట్టిన పోరుబాటపై పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ఉత్తరాంధ్ర వ్యాప్తంగా గురు, శుక్రవారాల్లో టీడీపీ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ నిర్బంధించారు. రుషికొండలో తవ్వకాలు, అక్రమ కట్టడాలు, దసపల్లా భూములు, పేదల స్థలాల ఆక్రమణ తదితర అంశాలపై టీడీపీ ఈనెల 28 నుంచి ఆందోళనలకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో శుక్రవారం విశాఖలోని ఆరుచోట్ల నిరసనకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో గురువారం విజయవాడ నుంచి బయలుదేరిన టీడీపీ ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్నను పోలీసులు అడ్డుకున్నారు. ఇందుకు నిరసనగా ఆయన తన నివాసంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు పలువురు టీడీపీ నేతలు తమ మద్దతును సంఘీభావాన్ని తెలియజేశారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు బుద్ధా వెంకన్నను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆనాడు జగన్‌రెడ్డి అబద్ధాలను నిజంగా నమ్మించాడని, రాష్ట్రం మొత్తం పూర్తిగా సర్వ నాశనం అయ్యిందన్నారు. పనికిమాలిన వాడు సిఎం అయితే ఎలా ఉంటుందో ఎపి ఉదాహరణగా మారిందన్నారు. అవినీతి కేసులో జైల్లో ఉన్న వాడు మంచి పాలన ఎలా అందిస్తారని ప్రశ్నించారు. 48 మంది సలహాదారులను నియమించుకున్న జగన్‌రెడ్డి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు జీతాలు ఇస్తున్నారని, అయినా పనికిరాని సలహాలు ఇస్తున్నారని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ, యన్టీఆర్‌లు మాత్రమే శక్తి వంతమైన నాయకులుగా ఉండేవారని, వాళ్లకే ఓటమి తప్పలేదని జగన్‌రెడ్డి కూడా నియంతలా పరిపాలించడం మానుకోవాలన్నారు. రాష్ట్రంలో మొన్నటి వరకు ఐపీఎస్ అంటే ఎంతో గౌరవం ఉండేదని, ఇప్పుడు సీఎం చెప్పాడని వెంకన్న లాంటి నాయకులను అడ్డుకుంటున్నారని అన్నారు. ప్రతిపక్ష నేతలే కాదు... ప్రజలకూ ప్రశ్నించే హక్కు రాజ్యాంగం ఇచ్చిందన్న విషయాన్ని పోలీసులు తెలుసకుంటే మంచిదన్నారు. విశాఖలో వైసీపీ గుండాలు రెచ్చిపోయి ప్రవర్తిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోలేని పోలీసులు ప్రతిపక్ష పార్టీ నాయకుల్ని ఇబ్బందులకు గురి చేయడం దారుణమన్నారు. పోలీసులును అడ్డం పెట్టుకుని మా ఆందోళనలు అడ్డుకోవడం దుర్మార్గమని, అక్రమ అరెస్టులు, కేసులతో మా పోరాటాన్ని ఆపలేరన్నారు. ప్రజలు వాస్తవాలు చెప్పి జగన్‌రెడ్డికి బుద్ధి చెబుతామని అయ్యన్న వ్యాఖ్యానించారు.

# ఈ వీర బాదుడు ప్రభుత్వాన్ని సాగనంపాలి

**వేలంక, సింహాద్రిపురం టిడిపి ఆత్మీయ సమావేశాల్లో జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట (చైతన్యరథం) అక్టోబర్ 28: కిర్లంపూడి మండలం వేలంక సింహాద్రిపురం గ్రామాల్లో మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై రేపు రాబోయే ఎన్నికల నాటికి తెలుగుదేశం పార్టీని మరింత ప్రతిష్ట వంతంగా తీర్చిదిద్దడానికి నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జ్యోతుల నవీన్ పాదయాత్ర విజయవంతం చేసినందుకు టిడిపి శ్రేణులకు అభినందనలు తెలియ జేసారు. గ్రామాల్లో సమస్యలను కార్యకర్తల ద్వారా తెలుసుకున్నారు. గత మూడు ఎన్నికలకు సంబంధించిన ఓట్లు శాతాన్ని విశ్లేషించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మనం చేసిన అభివృద్ధి ఈ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించాలన్నారు. ఓటర్ల జాబితా సరిచూసుకోవాలన్నారు. పార్టీ సభ్యత్వాలు జాయిన్ చేసి పార్టీ రేపు రాబోయే ఎన్నికల నాటికి విజయం సాధించడానికి కృషి చేయాలన్నారు. పార్టీలో ఎక్కువ మందిని జాయినింగ్ చేయాలని ఓటుకు ఆధార్ లింక్ ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని దొంగ ఓట్లు ఉంటే గుర్తించి వాటిని తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జంపన సీతారామచంద్ర వర్మ, గండే చిన్న తమ్మన్న, వేలంక సర్పంచ్ రాయుడు స్వామి, గండే చిన్న రాజు, కాకిలేటి రాయుడు, బేతాళ నారాయణమూర్తి( బాబ్జి), కందా సత్యానందం, గండే కాశి, ఇంటి చెల్లారావు, ఇంటి తమ్మాజీ, నీలగిరి జగదీష్, మాజీ ఎంపీటీసీ కట్ట నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కంద అప్పన్న, కాకిలేటి బుజ్జి, కాకిలేటి జయ బాబు, వేలంక సింహాద్రిపురం గ్రామాల నాయకులు పాల్గొన్నారు

## అమరావతి రైతుల పాదయాత్ర పిటిషన్లపై ఏపీ హైకోర్టులో వాదనలు

● తీర్పును రిజర్వ్‌లో ఉంచిన ధర్మాసనం



అమరావతి (చైతన్యరథం) అక్టోబర్ 28: రైతుల పాదయాత్ర పిటిషన్లపై ఏపీ హైకోర్టులో శుక్రవారం వాదనలు పూర్తయ్యారు. న్యాయమూర్తి తీర్పును రిజర్వ్‌లో ఉంచారు. రైతుల తరపున లాయర్లు పోసాని వెంకటేశ్వర్లు, ఉన్నం మురళీధర్ వాదనలు వినిపించారు. గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో మార్పులు చేయాలని లాయర్లు కోరారు. రైతులు 600 మంది మాత్రమే పాల్గొంటారని చెప్పిన పిటిషనర్లు, సంఘీభావం తెలిపేవారు పాదయాత్రలో ముందు, వెనకా నడిచేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైతుల పాదయాత్రను మంత్రులు అడ్డుకుంటామంటున్న నేపథ్యంలో వైసీపీ నేతల నుంచి రక్షణ కల్పించాలని కోర్టుకు అభ్యర్థించారు. హైకోర్టు నిబంధనలను రైతులు పాటించడం లేదని ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మసనం తీర్పును రిజర్వు చేసింది. రైతులు గుర్తింపు కార్డులు చూపాలని, పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన వారిని పోలీసులు అడ్డుకోవడంతో అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో అమరావతి రైతుల పాదయాత్ర 41వ రోజు నిలిచిపోయిన విషయం తెలిసిందే.

## బర్నబాస్ హత్యలో అధికార పార్టీ నేతల ప్రమేయం : ధూళిపాళ్ల నరేంద్రకుమార్



పొన్నూరు (చైతన్యరథం) అక్టోబర్ 28: గుంటూరు జిల్లా పొన్నూరు సిద్ధార్థ నగర్‌కు చెందిన రేషన్ బియ్యం వ్యాపారి బర్నబాస్ హత్యకు గురైయ్యాడు. బర్నబాస్ హత్యలో అధికార పార్టీకి చెందిన నేతల ప్రమేయం ఉందని టీడీపీ పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ ఆరోపించారు. బర్నబాస్ కిడ్నాప్ విషయంలో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు స్పందించలేదని.. నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. సకాలంలో పోలీసులు స్పందించి ఉంటే బర్నబాస్ ప్రాణాలతో ఉండేవాడని అభిప్రాయపడ్డారు. ఈ కేసులో పోలీసులపై అధికార పార్టీ ఒత్తిడి ఉన్నందున, ముఖ్య నేతలను ఈ కేసు నుంచి తప్పించారని ఆరోపించారు. మృతుడి ఫోన్ కాల్ వాయిస్ రికార్డులను బహిర్గతం చేస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. కేసును పూర్తిస్థాయిలో విచారించాలని జిల్లా స్థాయి అధికారులను కోరుతామని తెలిపారు.

# అంతర్జాతీయం

INTERNATIONAL NEWS



## అమెరికాలో ప్రతి 10మంది వృద్ధుల్లో ఒకరికి డిమెన్షియా వ్యాధి

### మిచిగాన్ విశ్వవిద్యాలయ పరిశోధనలో వెల్లడి

న్యూయార్క్: అమెరికాలోని ప్రతి 10మంది వృద్ధుల్లో ఒకరికి డిమెన్షియా ఉందని ఒక అధ్యయనం ద్వారా వెల్లడైంది. 65 ఏళ్లు పైబడిన పది మంది అమెరికన్లలో ఒకరికి చిత్తవైకల్యం సోకగా, 22% మంది స్వల్ప అభిజ్ఞా బలహీనతను కలిగి ఉన్నారు. మొదటి జాతీయ ప్రాతినిధ్య అధ్యయనం ప్రకారం యునైటెడ్ స్టేట్స్‌లో వృద్ధులలో చిత్తవైకల్యం మరింత ప్రబలంగా ఉంది. ది జర్నల్ ఆఫ్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్‌లో సోమవారం ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం 65 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి పది మంది అమెరికన్లలో ఒకరిని చిత్తవైకల్యం ఉంది. ఈ రేటు నలుపు, హిస్పానిక్ ప్రజలలో చాలా ఎక్కువగా ఉంటుంది.

వయస్సు, విద్య, జాతి, లింగ, జాతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా పరిశోధన చిత్తవైకల్యం, మితమైన అభిజ్ఞా బలహీనత ప్రాబల్యాన్ని లెక్కించారు.

మిచిగాన్ విశ్వవిద్యాలయం, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి విద్యావేత్తలు నిర్వహించిన అధ్యయనంలో పాల్గొన్న మరో 22% మంది స్వల్ప అభిజ్ఞా బలహీనతను కలిగి ఉన్నారు. నల్లజాతీయులు లేదా ఆఫ్రికన్ అమెరికన్లుగా స్వీయ-గుర్తింపు పొందిన వృద్ధులు చిత్తవైకల్యం కలిగి ఉన్నారని అధ్యయనంలో వెల్లడైంది. అయితే హిస్పానిక్‌గా గుర్తించిన వారు తేలికపాటి అభిజ్ఞా బలహీనతతో బాధపడే అవకాశం ఉంది. ఉన్నత పాఠశాల విద్య కంటే తక్కువగా ఉన్న వ్యక్తులు రెండు పరిస్థితులను కలిగి ఉంటారు.

ప్రధాన అధ్యయన రచయిత్రి డాక్టర్ జెన్నిఫర్ మ్యాన్లీ ఒక ప్రకటనలో సాధారణంగా చిత్తవైకల్యం పరిశోధన ఎక్కువగా తెల్లజాతిగా ఉన్న కళాశాల-విద్యావంతులపై దృష్టి సారించారని తెలిపారు. టాబ్ ఇన్స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ అల్జీమర్స్ డిసీజ్ అండ్ ది ఏజింగ్ బ్రెయిన్‌లో న్యూరోసైకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ మ్యాన్లీ తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ఈ అధ్యయనం వృద్ధుల జనాభా, చారిత్రాత్మకంగా ఉన్న సమూహాల నుంచి తీసుకున్నట్లు తెలిపారు. ఆదాయ అసమానత కారణంగా అభిజ్ఞా బలహీనతను అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువగా ఉందని చెప్పారు.



## అంధకారంలో ఉక్రెయిన్ రాజధాని కీవ్

### రష్యా దాడులతో దెబ్బతిన్న విద్యుత్ సరఫరా వ్యవస్థ

కీవ్: ఇంధన మౌలిక సదుపాయాలపై రష్యా దాడుల వల్ల సంభవించిన నష్టం కారణంగా ఉక్రెయిన్ రాజధాని కైవ్ పరిసర ప్రాంతంలో కనీవినీ విద్యుత్ కోతలు అమలుచేయాల్సి వచ్చిందని స్థానిక ఇంధన ఆపరేటర్ శుక్రవారం తెలిపారు. గత రెండు వారాలుగా ఉక్రెయిన్ ఎనర్జీ గ్రిడ్‌పై రష్యా దాడులు చేయడం వల్ల శీతాకాలానికి ముందు దేశంలోని విద్యుత్ సౌకర్యాలలో కనీసం మూడో వంతు ధ్వంసమైంది. అధికారులు తమ విద్యుత్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలని ఉక్రేనియన్లకు పిలుపునిచ్చారు. మరియు రాజధానితో సహాఅనేక ప్రాంతాలలో గంటలపాటు షెడ్యూల్ చేయబడిన విద్యుత్ కోతలను ప్రవేశపెట్టారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్, మధ్య ప్రాంతాలలో పూర్తిగా బ్లాక్ అవుట్ కాకుండా నిరోధించడానికి రాష్ట్ర ఇంధన సంస్థ ఉక్రెనెర్గో అత్యవసర పరిమితులను ప్రవేశ పెడుతోందని ఇంధన సంస్థ డిటెక్ ఫేస్‌బుక్‌లో తెలిపింది. ఉక్రెయిన్ యొక్క విద్యుత్ సరఫరా వ్యవ స్థ కొత్త నష్టాన్ని చవిచూసింది, కైవ్ వినియో గంలో 30 శాతం విద్యుత్ లోటు ఉందని పేర్కొంది. రాబోయే రోజుల్లో మరింత తీవ్రమైన, సుదీర్ఘమైన బ్లాక్‌అవుట్‌లు అమలు చేయాల్సి వస్తుందని డిటెక్ తెలిపింది. కొన్ని చోట్ల నిరవధిక విద్యుత్ కోతలు ఉండవచ్చని కైవ్ ప్రాంత గవర్నర్ ఒలెక్సీ కులేబా పేర్కొన్నట్లు ప్రముఖ వార్తాసంస్థ తెలిపింది.

## రష్యా దాడుల కారణంగా 40లక్షల కుటుంబాలకు విద్యుత్ కష్టాలు

### ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమర్ జెలెన్స్కి

కీవ్: విద్యుత్ కేంద్రాలపై రష్యా దాడుల తర్వాత 40 లక్షలమంది ఉక్రేనియన్లు విద్యుత్ కోతలతో ఇబ్బందులకు గురయ్యారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమర్ జెలెన్స్కి పేర్కొన్నారు. ఇటీవల పౌర సదుపాయాలపై రష్యా దాడుల గురించి జెలెన్స్కి మాట్లాడుతూ దేశంలోని అనేక నగరాలు, ప్రాంతాల్లో విద్యుత్ స్టేషన్లపై రష్యా వైమానిక దాడులు చేసినప్పటి నుండి స్థిరీకరణ కోసం బ్లాక్‌అవుట్ షెడ్యూల్‌లను అమలులచేస్తున్నట్లు చెప్పారు. దేశంలోని విద్యుత్ మౌలిక సదుపాయాలపై రష్యా జరిపిన వైమానిక దాడుల కారణంగా ఉక్రెయిన్ లో దాదాపు నాలుగు మిలియన్ల మంది ప్రజలు విద్యుత్ కోతలకు గురవుతున్నారని జెలెన్స్కి శుక్రవారం తెలిపారు. బ్లాక్‌అవుట్‌లను తగ్గించడానికి అవకాశం ఉన్న ప్రతిమార్గాన్ని ఉపయోగిస్తున్నామని చెప్పారు.








# 6న చెన్నైలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవం

## పలువురు ప్రముఖులకు పురస్కారాలు



చెన్నై, అక్టోబరు 28: తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవం నవంబరు 6న చెన్నైలో జరుగ నుంది. టి.నగర్ విజయరాఘవ రోడ్డులోని ఆంధ్రా క్లబ్ ప్రాంగణంలో ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి ఈ ఉత్సవం జరుగుతుందని నిర్వా హకులు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన నిష్ణాతులైన తెలుగు ప్రముఖులను ప్రతిభా పురస్కారా లతో సన్మానిస్తారు. చెన్నైలోని ఎన్టీఆర్ అభిమాను లు, బెంగుళూరుకు చెందిన అఖిల భారత తెలుగు అకాడమీ,ఆస్కా మాజీ అధ్యక్షుడు మాదాల ఆదిశేష య్య సౌజన్యంతో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిభావంతులైన కళాకారులు, టీచర్లు, విద్యార్థులను సన్మానించనున్నట్లు లయన్ మాదాల ఆదిశేషయ్య, జేఎం నాయుడు, ఎం.శ్రీనివాసరావు, లయన్ గార పాటి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

**విద్యార్థులకు పోటీలు**

నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్స వాలను పురస్కరించుకుని పాఠశాలల విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. టి.నగర్‌లోని కేసరి మహోన్నత పాఠశాలలో వచ్చే నెల 4వ తేదీ ఈ పోటీలను ప్రారంభిస్తారు. 6 నుంచి 12వ తరగతి విద్యార్థులకు 'సామాన్యుల అభ్యున్నతి లో - ఎన్టీ రామారావు పాత్ర' అనే అంశంపై వక్తృత్వ పోటీలు, 'తెలుగు తనానికి నిలువెత్తు నిదర్శనం నంద మూరి తారక రామారావు'అనే అంశంపై వ్యాస రచన పోటీలు జరుగుతాయి. 6,7, 8 తరగతుల వారిని ఒక విభాగంగా, 9, 10, 11, 12 తరగతుల వారిని మరో విభాగంగా పరిగణించి బహుమతులు అందజేస్తారు.



## ప్రాంతీయ పార్టీలంటే జాతీయ పార్టీలకు వణుకు

**జేడీఎస్ అధినేత దేవెగౌడ**

బెంగళూరు,అక్టోబరు 28(చైతన్యరథం): ప్రాం తీయపార్టీల పేరు చెబితే జాతీయపార్టీలు వణికి పోతున్నాయని జనతాదళ్ సెక్యులర్(జేడీఎస్) అధి నేత దొడ్డగౌడ దేవెగౌడ అన్నారు. ప్రాంతీయ పార్టీ లను ఎవరూ దెబ్బతీయలేరని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రాంతీయ పార్టీలంటే భయ మెందుకని ప్రశ్నించారు. కర్ణాటకలోనే కాదు దేశం లో ఎక్కడా ప్రాంతీయ పార్టీలను దెబ్బతీయడం సా ధ్యంకాదని చెప్పారు. కర్ణాటకలో వచ్చే ఏడాది జర గనున్న ఎన్నికలకు నవంబరు ఒకటో తేదీన తొలి జాబితా విడుదల చేయాలని జేడీఎస్ నిర్ణయించిం ది. బీజేపీకి జనతాదళ్ ప్రత్యామ్నాయం అవుతుం దని చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ బీజేపీతో తెగతెంపులు చేసుకుని ఆర్జేడీతో చేతులు కలిపారని గుర్తుచేశారు.జనతాదళ్ దేశానికి ముగ్గు రు ప్రధానులను ఇచ్చిందని, త్వరలోనే జనతాదళ్ పరివార్ అంతా మళ్లీ ఒకటవుతుందన్న ఆశాభావా న్ని దేవెగౌడ వ్యక్తం చేశారు.



## అజాంఖాన్ శాసనసభ్యత్వం రద్దు

లక్నో, అక్టోబరు 28: సమాజ్‌వాది పార్టీ ముఖ్యనేత, రాంపూర్ ఎమ్మెల్యే అజాంఖాన్ శాసన సభ్యత్వాన్ని ఉత్తరప్రదేశ్ శాసనసభ స్పీకర్ శుక్ర వారం రద్దు చేశా రు. ఓ కేసులో మూడేళ్ల జైలు శిక్ష పడినందున స్పీకర్ ఈ నిర్ణయం తీసుకు న్నారు. అజాంఖాన్ 2019లో ఒక సభలో ప్రజల ను రెచ్చగొట్టేవిధంగా విద్వేషపూరిత ప్రసంగించా రు. అప్పుడు అతనిపై కేసు నమోదైంది. ఈ కేసు లో అజాంఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష, రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి గురువారం తీర్పు చెప్పారు. ఒక ఎమ్మె ల్యే లేక ఎంపీకి క్రిమినల్ కేసులో రెండేళ్లు జైలు శిక్ష పడితే, తక్షణం వారు సభా సభ్యత్వాన్ని కోల్పో తారని 2013లో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఆ ప్రకారం మూడేళ్ల జైలుశిక్ష పడిన అజాం ఖాన్ సభ్యత్వాన్ని రద్దు చేశారు.

# ఒక దేశం - ఒకే పోలీస్ యూనిఫాం

## రాష్ట్రాలకు ప్రధాని మోదీ ప్రతిపాదన

న్యూఢిల్లీ, అక్టోబరు 28: ఒక దేశం-ఒకే పోలీసు యూనిఫాం అంశాన్ని పరిశీలించమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముందుంచారు.హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో రాష్ట్రా ల హోం మంత్రులతో శుక్రవారం జరిగిన మేధో మథనం కార్యక్రమాన్ని ఉద్దేశించి మోదీ ఆన్ లైన్ లో మాట్లాడారు. పోలీసుల కోసం ఒకే దేశం-ఒకే యూనిఫాం అనేది ఒక ఆలోచన మాత్రమేనని, దీనిని మీపై రుద్దడంలేదని ప్రధాని చెప్పారు. దీని సాధ్యా సాధ్యాలను ఒకసారి ఆలోచించమని సూచించారు. ఇది 5 లేదా 50 లేదా వంద సంవత్సరాలకు చరగ వచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా పోలీసులకు ఒక గుర్తింపు ఉండాలన్నది తన అభిప్రాయమని మోదీ చెప్పారు. రాష్ట్రాలు పరస్పరం ప్రేరణతో దేశ అభివృద్ధికి పాటుపడవచ్చునని అన్నారు.

ఇది రాజ్యాంగ భావన అని, ప్రజల పట్ల మన కర్తవ్యమని వివరించారు. రెండు రోజులపాటు జరిగే ఈ మేధోమథనం సదస్సులో అంతర్గత భద్రత, పోలీసు దళాల ఆధునికీకరణ, సైబర్ క్రైమ్ మేనేజ్ మెంట్, క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నా లజీ వాడకం, భూ సరిహద్దుల నిర్వహణ, తీర ప్రాంత భద్రత, మహిళల భద్రత, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధించడం తదితర అంశాలపై చర్చిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్ష తన జరుగు తున్న ఈ సమావేశాల్లో 8 రాష్ట్రాల ముఖ్య మంత్రులు, 16 రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులు,హోం మంత్రులు పాల్గొన్నారు.

# రాజకీయాలలో రోల్ మోడల్ ఎన్టీఆర్

## గన్ని కృష్ణ ఆధ్వర్యాన శత జయంతి వేడుకలు

### శానిటరీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ



రాజమహేంద్రవరం (చైతన్యరథం), అక్టోబర్ 28: చలనచిత్ర, రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజుగా రాణించిన ఎన్టీఆర్ అందరికి రోల్ మోడల్ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలలో భాగంగా గుడా మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అధ్వర్యంలో ప్రతి నెలా 28న ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈరోజు వారి నివాసం వద్ద 42వ డివిజన్ శానిటరీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి, గన్ని సత్యనారాయణ మూర్తి విగ్రహాలకు మాజీ ఫ్లోర్ లీడర్ రాచపల్లి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు యిన్నమూరి రాంబాబు,పరిమి వాసు, కప్పల వెలుగు కుమారి, కోసూరి చండీప్రియ, పార్టీ సీనియర్ నాయకులు ఉప్పులూరి జానకిరామయ్య, బుడ్డిగ గోపాలకృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శానిటరీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మళ్ళ వెంకట్రాజు, సింహాద్రి కోటిలింగేశ్వరరావు, వంకా శ్రీనివాస చౌదరి, శీలం గోవింద్, పల్లి సాయి,రాయి అప్పన్న,నల్లం ఆనంద్,పేపర్ మిల్లు శేఖర్, సింహాద్రి సతీష్, కెవి శ్రీనివాస్, జి.కొండబాబు, అప్పలరాజు, కంచిపాటి గోవింద్, వింజమూరి సత్యనారాయణ, అంజి,సురేష్,ఇంజనీర్ సతీష్,బాల తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర సంపదను కొల్లగొట్టిన వైసీపీ దొంగల్ని ప్రజాకోర్టులో నిలబెడతాం

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 28: అధికారాన్ని అడ్డుపెట్టుకుని మూడేళ్లుగా ఉత్తరాంధ్రను వైసీపీ నేతలు దోచుకుంటున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు దుయ్యబట్టారు. మరింత సౌకర్యంవంతంగా దోచుకోవడానికి విశాఖలో పరిపాలనా రాజధాని అంటూ భ్రమలు కల్పిస్తున్నారు. ఉత్తరాంధ్రలో వైసీపీ దోపిడీ వెలుగులోకి వస్తుందనే ఎక్కడికక్కడ టీడీపీ నేతల్ని గృహనిర్బంధం చేశారు. ప్రభుత్వ దుర్మార్గ చర్యను ఖండిస్తున్నా. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా హక్కును ఖూనీ చేస్తున్నారు. అరెస్టు చేసిన టీడీపీ నేతల్ని తక్షణమే విడుదల చేయాలి. మీ అరాచకాలపై మా పోరాటాన్ని అడ్డుకోవడం తాత్కాలికమే. ఉత్తరాంధ్రకు మీరు అన్యాయం చేయకపోతే మా నేతల నిరసలను ఎందుకు అడ్డుకుంటున్నారు? ఎన్నికలకు ముందు అమరావతి ప్రజల్ని నమ్మించినట్లే అనుకున్నంత దోచుకునే వరకు ఉత్తరాంధ్ర ప్రజల్లో కూడా భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ నాటకీయ రాజకీయాల్ని ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరు. అత్యంత చైతన్యవంతులైన ఉత్తరాంధ్ర ప్రజలు వైసీపీ నేర రాజకీయాల్ని సహించరు. ప్రాంతీయ విద్వేశాలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెంకటరాజు పేర్కొన్నారు.

## వేగేశ్న ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ప్రారంభం



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 28: ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో అన్న క్యాంటన్ ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బాపట్ల పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు, చీరాల నియోజకవర్గ పార్టీ ఇన్ ఛార్జ్ యం.యం.కొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ... పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాలన్న సదాశయంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే... చంద్రబాబునాయుడు ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ 5రూపాయలకే నాణ్యమైన భోజనం పెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి క్రూర మనస్తత్వానికి నిదర్శనమే అన్న క్యాంటీన్ ల తొలగింపు అని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ కి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎంఎం కొండయ్య మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం టీడీపీ ని ఎంత తొక్కాలని చూస్తే అంతకు రెట్టింపు వేగంతో మా కేడర్ పనిచేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి బాపట్ల జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. బాపట్ల ఇన్చార్జి వేగేశ్న నరేంద్ర వర్మ మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలుగుదేశం పార్టీ గుర్తులు చెరిపేయాలనే దురుద్దేశం తో అన్న క్యాంటీన్ లను తొలగించిందని ఆరోపించారు. వివిధ పనుల నిమిత్తం బాపట్ల వచ్చేవారు, చిరుద్యోగులు, రోజువారీ కూలీలకు ఉచితంగా భోజనం పెడుతుంటే వైసీపీ నాయకులు వీటిని కూడా అడ్డుకోవాలని చూడటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రానికి నాశనం చేస్తారా?

## బుద్దా వెంకన్న దీక్షకు గన్ని కృష్ణ సంఘీభావం




విజయవాడ (చైతన్యరథం), అక్టోబర్ 28: తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్దా వెంకన్న దీక్షకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సంఘీభావం తెలిపారు. ఉత్తరాంధ్ర పర్యటనకు వెళ్ళకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ తన నివాసంలో బుద్దా వెంకన్న చేపట్టిన దీక్షా ప్రాంగణానికి గన్ని చేరుకుని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డికి ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని తెలిపారు. నాలుగేళ్లల్లో రాష్ట్రాన్ని దోచేశా డని, విశాఖపట్నంలో వేల కోట్ల ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశా రని ఆరోపించారు. అమరావతిని చంపేసి రాజధాని లేని రాష్ట్రంగా చేశారని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఒకచోట నుండి మరొక చోటికి వెళ్లాలంటే జగన్మోహనరెడ్డి అనుమతి తీసుకోవాలా అని ఎద్దేవా చేశారు. ప్రశాంతమైన విశాఖపట్నంలో రాజధాని రాజకీయం మొదలు పెట్టి అక్కడి ప్రజలకు ప్రశాంతత కొల్పోయేలా జగన్ చేశారని, అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు పలికిన ఆయన మాట తప్పి, మడమ తిప్పారని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర పార్టీ ఇన్చార్జ్ అయిన బుద్దా వెంకన్నను అక్కడకు వెళ్ళకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విఘాతం కల్పించడమేనని గన్ని ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు చేసినా జగన్ ప్రభుత్వ చేస్తున్న అవినీతిపై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు.



## నిజం మాట్లాడితే దేవుడిని కూడా నిర్బంధించి హింసిస్తారు

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ

అమరావతి, అక్టోబరు 28(చైతన్యరథం): రాష్ట్రంలో పరిస్థితులు భయానకంగా తయారయ్యాయని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. నిజం మాట్లాడితే దేవుడిని కూడా గృహ నిర్బంధం చేసి హింసించేలా తయారయ్యారన్నారు. అఖరికి మాలలు వేసుకున్న స్వాములు కూడా బయటకు రాకుండా గృహనిర్బంధం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారేమీ అబద్ధాలు మాట్లాడటం లేదన్నారు. హాని తలపెట్టడం లేదు కదా అని అన్నారు. టీడీపీ నేతలు రుషికొండ వెళుతుంటే సీఎం జగన్‌రెడ్డికి ఎందుకంత ఉలికిపాటని ప్రశ్నించారు. ఎందుకు తొందరపాటు చర్యలకు పాల్పడుతున్నారని అడిగారు. పోలీసులు చేతిలో ఉన్నారని ఇలాంటి దిగజారుడు పనులు చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని తక్షణమే హిందువులకు ముఖ్యంగా అయ్యప్ప భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేశారు. నోటీసులు ఎందుకిచ్చారో సమాధానం చెప్పాలని బాలజీ అడిగారు.

# పామర్రులో బాదుడే బాదుడు



పామర్రు (చైతన్యరథం), అక్టోబర్ 28: పామర్రు మండలం పెదమద్దాలి గ్రామంలో శుక్రవారం జరిగిన బాదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, ఈడే నాని, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కొల్లిపర ప్రభాకర్, అడుసుమిల్లి శ్రీనివాసరావు, దేవరపల్లి రామకోటేశ్వర రావు, కాంద్రు యేసు రత్నం, పాగోలు మస్తాన్, ముదునూర్ అనిల్, సందోలు శివ, గొట్టిపాటి లక్ష్మి దాస్, గోల్వేపల్లి సభ్యులు యర్నేని అరవింద్ బాబు, బలిపర్రు సర్పంచ్ నిమ్మగడ్డ సుధాకర్ బాబు, గంటయ్య, వల్లూరుపల్లి గణేష్, దోవ వేణు, జన్ను ప్రసాద్, గ్రామ పార్టీ నాయకులు మట్టా వెంకటేశ్వర రావు, తాడిశెట్టి వెంకటేశ్వరావు, పార్లమెంట్ నాయకులు చాట్ల రమేష్, మద్దాలి నాగభూషణం, జుజ్జువరపు కిషోర్, ముళ్ళపూడి జయరాజు, చీలి అజయ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనుగంచి ప్రోలులో బాదుడే బాదుడు



జగ్గయ్యపేట, అక్టోబరు 28(చైతన్యరథం): జగ్గయ్యపేట పెనుగంచిప్రోలు గ్రామంలో పెనుగంచి ప్రోలు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో డౌన్ సెంటర్ ఏరియాలో "బాదుడే బాదుడు" కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి అవినీతి సర్కారుపై రాజీలేని పోరాటం

- గోదావరి జిల్లాల నుండే పోరుకు శ్రీకారం
- పోలవరం, రైతు సమస్యలపై దశల వారీ ఉద్యమం
- ఉభయ గోదావరి జిల్లాల టిడిపి సమన్వయకర్త ప్రత్తిపాటి పుల్లారావు
- తాడేపల్లిగూడెంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి టిడిపి సర్వసభ్య సమావేశం



తాడేపల్లిగూడెం(చైతన్యరథం), అక్టోబర్ 28: జగన్‌రెడ్డి నేతృత్వంలోని అవినీతి వైసీపీ ప్రభుత్వ పాలనకు చరమగీతంపాడేందుకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ మంత్రి, ఉభయ గోదావరి జిల్లాల టిడిపి సమన్వయకర్త ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. గోదావరి జిల్లాల నుండే పోరాటాలకు శ్రీకారం చుడదామని ప్రకటించారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం జైత్రయాత్ర ఉభయ గోదావరి జిల్లాల నుండే ప్రారంభమవుతుందని రాష్ట్రమంతా ఆశాభావంతో చెప్పుకుంటుందని, ఈ ఐదు పార్లమెంట్ నియోజకవర్గాలు, 35 అసెంబ్లీ సిగ్మెంట్లు గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇద్దామని పుల్లారావు చెప్పారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా టిడిపి సర్వసభ్య సమావేశం శుక్రవారం నాడు తాడేపల్లిగూడెంలో మాగంటి కళ్యాణ మండపంలో రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి పుల్లారావు తన ప్రసంగంతో కార్యకర్తలను ఉత్తేజపరిచారు. జగన్ అండ్ కో దోపిడీ పర్వాన్ని అడ్డుకునేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోరాట కార్యక్రమాలు ముమ్మరం చేద్దామని చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాలలో పోలవరం మొదలుకుని రైతులు, ఆక్వా రంగ సమస్యలు అనేకం ఉన్నాయని, వాటిపై దశల వారీ పోరాట కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలిపారు. టిడిపి హయాంలో పోలవరం నిర్మాణం పరుగులు పెట్టిందని, ఇప్పుడు వైసీపీ పాలకులు పూర్తిగా అటకెక్కించారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలనే డిమాండుతో ఆందోళన చేపడతామన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని, ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు కూడా చెల్లించడం లేదని విమర్శించారు. అదే విధంగా ఆక్వా రైతాంగం కూడా జగన్ పాలనలో అనేక కష్టాలు పడుతున్నారని అన్నారు. రైతు సమస్యల పైన ఒకరోజు ఆందోళన కార్యక్రమాలు చేపడదామని పుల్లారావు ప్రకటించారు. ఉభయ గోదావరి జిల్లాలలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, ఆవ భూముల స్కామ్, టిడ్కో గృహాలు లబ్దిదారులకు అప్పగించకపోవడంపై కూడా పోరాడదామని తెలిపారు. ఇసుక, మట్టి, లాటరైట్ కుంభకోణాలపై కూడా ఉద్యమిద్దామని ప్రకటించారు. మూడున్నరేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం, విద్వేషం తప్ప అభివృద్ధి లేదని పుల్లారావు మండి పడ్డారు. టిడిపి పేరు చెబితేనే వైసీపీ గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయని అన్నారు. విశాఖలో రుషికొండ సమస్యపై టిడిపి ఆందోళనకు పిలుపునిస్తే ఉత్తరాంధ్ర టిడిపి సమన్వయకర్త బుద్దా వెంకన్నతో మూడు జిల్లాల టిడిపి నేతలను హౌస్ అరెస్ట్ చేశారని, పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజాందోళనలను అణచి వేయాలని చూడడమే వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన అన్నారు. సొంత బాబాయి వివేకానందరెడ్డిని బోనులో నిలబెట్టలేని చేతకాని జగన్ తన తప్పులను ప్రశ్నించే వారిపై మాత్రం తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నాడని పుల్లారావు మండిపడ్డారు. ఈ అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొట్టే వరకూ టిడిపి విశ్రమించబోదని ఆయన చెప్పారు.

## చంద్రబాబును సిఎం చేసేవరకు అవిశ్రాంతపోరు: పితాని

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి టిడిపి నాయకులు,కార్యకర్తలు ఎన్నికలకు సన్నద్ధం కావాలని, చంద్రబాబును సిఎం చేసే వరకూ విశ్రమించ వద్దని కోరారు. ఆచంట నియోజకవర్గంలో 754 మందికి వివిధ స్థాయిలలో పార్టీ, పార్టీ అనుబంధ కమిటీలలో పదవులు ఇచ్చామని చెప్పారు. ఇదే విధంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సంస్థాగత నిర్మాణం జరిగిందని తెలిపారు. పదవులు పొందిన వారు విజిటింగ్ కార్డులు వేసుకుని కాలక్షేపం చేయకుండా సైనికుల్లా పోరాడాలని పితాని పిలుపు నిచ్చారు. తాను కూడా టిడిపికి ఒక సైనికుడినేనని ఆయన చెప్పారు. జిల్లాలో ఏ కార్యకర్తకు సమస్య వచ్చినా పరిష్కారానికి ముందుంటానని ప్రకటించారు. "జగన్మోహనరెడ్డి ఒక్క ఛాన్స్ అని అడిగితే 151 సీట్లు వచ్చాయి.

రేపు 175 సీట్లు నావే అంటున్నాడు. ఏ ధైర్యంతో అంటున్నాడో ఆలోచించాలి. మనం ఏమా త్రం ఏమరుపాటుగా ఉన్నా.. భారీమూల్యం చెల్లించా ల్సి వస్తుంది" అని పితాని హెచ్చరించారు. ఇసుక, మద్యం డబ్బు ఏరోజుకారోజు ట్రక్కుల్లో తాడేపల్లి ప్యాలెసుకు చేరుతుందని, పోలీసులే ఎస్కార్ట్ ఇచ్చి మరీ ఈ అక్రమ నగదు రవాణాకు అండగా నిలుస్తున్నారని పితాని ఆరోపించారు. ఈ అక్రమ ధనంతో ఓట్లు కొనాలని, వ్యవస్థలను ప్రలోభపెట్టాలని జగన్ ప్రయత్నిస్తున్నాడని ఆయన చెప్పారు. దీనిపై టిడిపి శ్రేణులు అప్రమత్తంగా ఉండి పోరాడాలని కోరారు.

## జగన్ పాలనవల్లే క్రాప్ హాలిడే దుస్థితి: నిమ్మల

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గోదావరి జిల్లాలను ఒకప్పుడు అన్నపూర్ణగా, రాష్ట్రానికే ధాన్యాగారంగా చెప్పుకునే వారని, అటువంటి గోదావరి జిల్లాల్లో జగన్ రెడ్డి పాలనలో రైతు కాడి వదిలేసి క్రాప్ హాలీడే పాటించే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. "పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు..అమ్మిన ధాన్యానికి సొమ్ములు లేవు.. ఇన్ పుట్ సబ్సిడీ దగా.. ఇన్సూరెన్స్ మోసం.. మూడున్నరేళ్లలో రైతుకు ఒక బరకం ముక్క ఇచ్చింది లేదు.. ఈ జగన్మోహనరెడ్డికి పాలించే అర్హత ఎక్కడిది?" అని నిలదీశారు. ఈ రైతు వ్యతిరేక.. రైతు దగా ప్రభుత్వానికి గోదావరి జిల్లాలే బుద్ధి చెబుతాయని హెచ్చరించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 15కు 15 సీట్లు గెలిపిస్తామని, పశ్చిమ గోదావరి జిల్లాను పసుపు గోదావరి జిల్లా చేస్తామని నిమ్మల ప్రకటించారు. రాజధాని కోసం విలువైన భూములిచ్చిన రైతులు నేడు అమరావతి కోసం పోరుబాట పట్టాల్సి రావడంపై నిమ్మల ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎండి షరీఫ్, మాజీ ఎంపి మాగంటి బాబు, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, ఆరుమిల్లి రాధాకృష్ణ మూర్తి, వేటుకూరి శివరామ రాజు, బూరుగుపల్లి శేషారావు, ముప్పిడి వెంకటేశ్వరరావు, బొరగం శ్రీనివాస్, నియోజకవర్గ ఇంఛార్జులు బడేటి చంటి, మద్దిపాటి వెంకటరాజు, పొత్తూరి రామరాజు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్లు ముళ్ళపూడి బాపిరాజు, కొక్కిరిగడ్డ జయరాజు, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు కోళ్ళ నాగేశ్వరరావు, కొత్త నాగేంద్రకుమార్, రాజా సూరిబాబురాజు, గొర్రెల శ్రీధర్, నర్సాపురం పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రాంప్రసాద్ చౌదరి, టిడిపి నాయకులు మింటే పార్థసారధి, కోనేరు సురేష్, పాలి ప్రసాద్, ముత్యాల సత్యనారాయణ, సాలా మల్లేశ్వరం, అశోక్ గౌడ్, సాయిబాబా, వీరవాసరం ఎంపిపి దుర్గాభవాని, జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన, సంక్షేమాలకు ఆద్యుడు ఎన్టీఆర్

## టిడిపి ఆవిర్భావంతోనే... బిసిలకు రాజ్యాధికారం: అయ్యన్నపాత్రుడు గుంటూరులో ఘనంగా శతజయంతి ఉత్సవాలు



గుంటూరు (చైతన్యరథం), అక్టోబర్ 28: రాష్ట్రంలో సుపరిపాలన, పాలనా సంస్కరణలు, సంక్షేమ పథకాల ఆదుడు అన్న ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు కొనియాడారు. సమాజంలో అట్టగుడున ఉన్న పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అందించాలన్న లక్ష్యసాధనకోసం తెలుగు దేశం పార్టీని స్థాపించి బడుగు, బలహీనవర్గాల మన సుల్లో ఎన్టీఆర్ సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నారని అన్నారు. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళు అనే సైద్ధాంతిక పునాదిపై ఆవిర్భవించిన తెలుగు దేశం పార్టీ నాలుగుదశాబ్ధాల క్రితం రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింద న్నారు. ఎన్టీఆర్ తమ పాలనలో అభివృద్ధిని, సంక్షేమాలను బ్యాలెన్స్ చేసుకుంటూ పరిపాలనలో కొంతపుంతలు తొక్కించారని, అందుకే ఆయన తెలుగుప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. గుంటూరులోని పార్టీ కార్యాలయంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేసిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. ఆడపిల్లలు ఖచ్చితంగా చదువుకోవాల్సిందేనన్న నిబంధన పెట్టి వారికోసం ప్రత్యేకంగా యూనివర్సిటీని స్థాపించారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుంది. మహనీయుడు పరిపాలించిన ఈ రాష్ట్రాన్ని నేడు రాష్ట్రప్రజలు ఒక గజదొంగ చేతిలో పెట్టారు. దిక్కుమాలిన పరిపాలనకు 70 మంది సలహాదారులను ఏర్పాటుచేసుకున్నారు. ఎన్టీఆర్ సేవాతత్పరత, నీతి, నిజాయితీ, నిరాడంబరతలను ప్రతి తెలుగువాడు ఆదర్శంగా తీసుకోవాలని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

### తెలుగుజాతి ఉన్నంతకాలం టిడిపి ఉంటుంది: గురజాల మాల్యాద్రి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, టిడిపి నాలెడ్జి సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ... పార్టీ స్థాపించిన తొమ్మిదినెలల్లో అధికారాన్ని చేపట్టిన ఎన్టీఆర్ ప్రపంచ రికార్డు సృష్టించారని అన్నారు. దేశ రాజకీయ వ్యవస్థలో పెనుమార్పులకు నాందిపలికి పరిపాలనను సామాన్యుల చెంతకు చేర్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయనకు కులం లేదు, మతం లేదు. పట్టుదలకూ, క్రమశిక్షణకు మారుపేరు అన్న ఎన్టీఆర్, తెలుగుజాతికి, తెలుగుభాషకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చి మేం తెలుగువారమని సగర్వంగా తలెత్తుకుతిరిగేలా చేసిన మహనీయుడు స్థాపించిన పార్టీలో పనిచేస్తున్నందుకు తామంతా గర్వపడుతున్నామని అన్నారు. బడుగు, బలహీనవర్గాల పునాదులపై ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని వెయ్యిమంది జగన్ రెడ్లు కలిసి వచ్చిన ఏమీ చేయలేరని, తెలుగుజాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు.

### రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఎన్టీఆర్: తెనాలి శ్రావణ్ కుమార్

జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నటుడిగా, కళాకారుడిగా, రాజకీయాలలోకి ప్రవేశించి ప్రజా జీవితంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చారన్నారు. తన 60వ ఏట రాజకీయ రంగ ప్రవేశం చేసి తెలుగు జాతికి జీవం పోసి దేశ రాజకీయాల స్వరూపాన్నే మార్చేశారన్నారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజా సంక్షేమ పాలనకు బాటలు వేసి భారత రాజకీయ చరిత్రలో సంక్షేమ అధ్యయనానికి శ్రీకారం చుట్టారని అన్నారు. మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తెలుగువాడంటే ఏంటో ప్రపంచానికి తెలిపిన మహనీయుడు ఎన్టీఆర్. ఎందరో వెనుకబడిన వర్గాల వారిని రాజకీయాలకు పరిచయం చేసి, ఒంటిచేత్తో వారిని గెలిపించిన ప్రజానాయకుడు ఆయన. బలహీన వర్గాలకు లక్షలాదిగా ఇళ్ళు కట్టించిన గొప్పతనం ఎన్టీఆర్ కే దక్కింది. స్త్రీలకు ఆస్తిలో వాటా ఉండాలని చట్టం తెచ్చిన ఘనత రామారావుదేనన్నారు.



ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకులు ఇక్కుర్తి సాంబశివరావు, షేక్ మహమ్మద్ వలి, ఎన్టీఆర్ అభిమానులు గాలి రామారావు గౌడ్, వై. ఫణిరావు గార్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇంచార్జి మహమ్మద్ నసీర్ అహ్మద్, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస రావు, నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, మన్నవ మోహన్ కృష్ణ, దాసరి రాజామాస్టారు, మద్దిరాల ఇమ్మానుయేల్, చిట్టాబత్తిన చిట్టిబాబు, మానుకొండ శివప్రసాద్, కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్, అన్నాబత్తుని జయలక్ష్మి, రావిపాటి సాయికృష్ణ, మన్నవ వంశీకృష్ణ, వేములకొండ శ్రీనివాస్, ఈరంటి వరప్రసాద్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, పోతురాజు సమత, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు, పార్లమెంట్ అనుబంధ సంఘ సభ్యులు పాల్గొన్నారు.





# బీసీలపై జగన్‌రెడ్డి కపట ప్రేమ

- 2,650 మంది బీసీలపై తప్పుడు కేసులు
- రాష్ట్రంలో రెడ్డి సామంతరాజుల పాలన
- 742 నామినేటెడ్ పోస్టులు రెడ్లకే!
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అయ్యన్న పాత్రుడు



అమరావతి, అక్టోబరు 28(చైతన్యరథం): బీసీలపై జగన్‌రెడ్డి చూపిస్తున్న కపట ప్రేమ మానాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు హితవుపలికారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. ఆయన మాటలు యథాతథంగా...జగన్ బీసీలను ఉద్ధరించామని చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిం చినట్లుంది. బీసీలంటే తెలుగుదేశంపార్టీ, తెలుగుదేశం అంటే బీసీలు. మూడున్నర సంవత్సరాల తరువాత జగన్‌కు బీసీలు గుర్తుకు రావడం ఆశ్చర్యంగా ఉంది. జగన్‌రెడ్డి కుటుంబమంతా బీసీల శవాలమీదే బతు కుతూ వచ్చింది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహిం చాలి. మంగంపేట బైరైటీస్ గనులను స్వాధీనం చేసుకోవడానికి బీసీకి చెందిన జింకా వెంకట నరస య్యను చంపింది వైఎస్ రాజారెడ్డి కాదా? గనులను రాజారెడ్డి ఆక్రమించుకొని స్వాధీనం చేసుకోగా, నేడు జగన్ అనుభవిస్తున్న విషయం వాస్తవం కాదా? బీసీల ఆస్తులపై బతికే జగన్ రాజీనామా చేయాలి. బీసీలను ఉద్ధరించిందేమీ లేదు.

## ప్రాంతాలవారీగా సామంతరాజుల పాలన

పేరుకు మాత్రం బీసీ పదవులు ఇచ్చి పెత్తనమం తా రెడ్లకు ఇచ్చారు. రాష్ట్రాన్ని ముక్కలు చేసి ఒక్కో ప్రాంతానికి ఒక్కో సామంతరాజును పెట్టారు. రాష్ట్రం లో రెడ్డి పెత్తనం సాగుతోంది. ఉత్తరాంధ్ర సామంత రాజుగా మొన్నటి వరకు విజయసాయిరెడ్డి ఉండగా, నేడు వైవీ సుబ్బారెడ్డిని నియమించారు. గోదావరి జిల్లాలకు మిథున్‌రెడ్డి, గుంటూరు, కృష్ణా జిల్లాలలకు సామంతరాజుగా రామిరెడ్డి, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు సామంత రాజుగా ప్రతాపరెడ్డి, అనంతపు రం, చిత్తూరు, కడప జిల్లాలకు సామంతరాజుగా సజ్జ ల రామకృష్ణారెడ్డిలను పెట్టారు. వీరిని రాష్ట్రాన్ని దోచు కోమని చెబుతున్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడతున్నారు. వెధవ పనులు చేసి పతివ్రతా శిరోమణుల్లా మాట్లాడు తున్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు ఏం న్యాయం చేసిందో, ఏ కార్యక్రమం చేశారో తెలపాలి. డిబేట్ కు రావాలి. వైసీపీలో ఉన్న బీసీ నాయకులు నోరెత్తడం లేదు. బీసీలకు అన్యాయం జరుగుతుంటే ఏం చేస్తు న్నారు? సీఎం వద్ద ఎందుకు మాట్లాడలేక పోతున్నా రు? వైసీపీ 56కార్పొరేషన్లు పెట్టి రిక్తహస్తంచూపింది. నిధులు ఇవ్వలేదు. గతంలో టీడీపీ బీసీలకు రుణాలు, పనిముట్లు ఇచ్చి ఆదుకుంది. వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ నిధులు రూ.36వేల కోట్లు దారిమళ్లిం చింది.ఆదరణ పథకాన్నిఎందుకు రద్దుచేశారు. టీడీపీ ప్రభుత్వం బీసీలకు కావాల్సిన పనిముట్లు ఇచ్చేది. టీడీపీకి బీసీలు మద్దతిస్తుంటే వారు అడ్డుగా ఉన్నారని బీసీలు మద్దతు ఇవ్వకూడదని భయపెడుతున్నారు. బీసీలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 24 మంది బీసీ నాయకులను దారుణంగా చంపించారు. పోలీసు స్టేష న్‌లలో వీటికి సంబంధించిన రికార్డులు న్నాయి.

## 2,650 మంది బీసీలపై తప్పుడు కేసులు

2,650 మంది బీసీలపై ఏ కారణం లేకుండా తప్పుడు కేసులు పెట్టారు. ఎన్టీరామారావు హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34శాతం రిజర్వేష న్లు ఇచ్చారు. దాన్ని ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం 10 శాతానికి తగ్గించి, 24 శాతానికి తెచ్చారు. దీంతో సుమారు 16,800మంది బీసీలకు పదవులు లేకుండా పోయాయి. కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు వచ్చే నిధులను దారి మళ్లించారు. సర్పంచులకు ఎటువంటి అధికారాలు ఇవ్వకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తు న్నారు. సర్పంచులను నిర్వీర్యం చేశారు. గ్రామ పంచాయతీలు కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితులు ఉన్నాయి. వారికి ఏ అధికారం లేకుండా చేశారు. వైసీపీ నాయకులు బీసీలకు సంజాయిషీ చెప్పాలి.

## 742 నామినేటెడ్ పోస్టులు రెడ్లకే!

981 నామినేటెడ్ పదవుల్లో 742 పోస్టులు రెడ్లకే ఇచ్చారు. మిగతా కులస్థులేమయ్యారు? 76 శాతం రెడ్లకిచ్చారు. ఆరుగురు బీసీలకు మాత్రమే నామినేటెడ్ పోస్టులు ఇచ్చారు. ఇది అన్యాయం చేయడం కాదా? తిరుపతి తిరుమల దేవస్థానంలో 36 పోస్టుల్లో 11 మంది రెడ్లే. ముగ్గురు మాత్రం బీసీలు, వైస్ ఛాన్సలర్ లు 12లో 10 పోస్టులు రెడ్లకు ఇచ్చారు. బీసీ ఒక్కరికి మాత్రమే ఇచ్చారు. 42 మంది సలహాదారుల్లో 35 మంది రెడ్లే ఉన్నారు. ఒక్కరు మాత్రమే బీసీ. బీసీలకు అన్యాయం జరుగుతోంది. తెలుగుదేశం బీసీలకు ఎంతో మేలు చేసింది. విజయసాయిరెడ్డి విశాఖలో రూ.45 వేల కోట్ల ఆస్తులు దోచేస్తే ఏంచేస్తున్నారు? రుషికొండను ఆక్రమించుకుంటుంటే నిరసన తెలిపి నందుకు అరెస్టులు చేస్తున్నారు. బీసీలకు ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి. భారతిరెడ్డిపై ఎవరైనా పోస్టులు పెడితే వెంటనే సీఐడీ డిపార్టుమెంటు కేసులు పెడుతోంది. సాక్ష్యాలు, రుజువులు లేకపోయినా ఇబ్బ ంది పెడుతున్నారు. భారతరెడ్డికి ఒక చట్టం, ఇతరు లకు ఒక చట్టమా? గౌతు శిరీష, అనురాధలపై అనేక కేసులు పెట్టారు. 71 సంవత్సరాల సీనియర్ జర్నలి స్టుని అర్ధరాత్రి తీసుకెళ్లి హింసించారు. ప్రజాస్వామ్యం లో హక్కుల కోసం పోరాడితే ఇబ్బందులా? రాష్ట్రాన్ని, పిల్లల భవి ష్యత్‌ను కాపాడాల్సిన అవసరం ఉంది. అమర్నాథ్ ముఖ్యమంత్రి కనుసన్నల్లో ఉండాలని ఏదేదోమాట్లాడు తున్నాడు. ఆస్తులు దోపిడీపై క్లారిటీ ఇవ్వాలి. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించగలరా? భారతీరెడ్డి సిమెం టుకు ముడిసరుకు టిప్పర్లతో ట్రాన్స్ పోర్టు చేస్తారు. రోజుకు వంద టిప్పర్లు వెళు ్తంటాయి. పోలీసుల సహ కారంతో దోపిడీ చేస్తు న్నారు. అక్రమంగా మైనింగ్ తరలుతున్నా కలెక్టర్, ఎస్పీలు ఏంచేస్తున్నారు?. ఇది దోపిడీ కాదా? అంద రూ కలిసి ఈ ప్రభుత్వాన్ని తరి మి కొట్టకపోతే బీసీలకు చాలా నష్టం జరిగే అవకాశం ఉంది. బీసీల నాయకులు ప్రాంతాలవారీగా ఐక్యంగా పోరాడాలని చింతకాయల అయ్యన్న పాత్రుడు పిలుపిచ్చారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి గ్రహణం

- టీడీపీ పోరుబాటను అడ్డుకోవడం పిరికిపంద చర్య
- భయపడుతున్న జగన్‌రెడ్డి
- పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్



అమరావతి,అక్టోబరు 28(చైతన్యరథం):రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యానికి గ్రహణం పట్టిం దని ఉరవకొండ ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉత్తరాంధ్రను దోచుకుంటున్న జగన్‌రెడ్డి అండ్ కో ఆగడాలు బహిర్గ తమవుతాయనే దుగ్ధతో టీడీపీ పోరుబాటను అడ్డుకుం టున్నారని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మండి పడ్డారు. జగన్‌రెడ్డిది పిరికిపందచర్యన్నారు. టీడీపీ శాంతియుతంగా తెలిపే నిరసనను వందలాది మంది పోలీసులతో అడ్డుకోవడం చూస్తే.. జగన్‌రెడ్డి ఎంతగా భయపడుతున్నారో అర్థమవుతోందని పేర్కొన్నారు. పో లీసు అక్రమ గృహనిర్బంధాల నుంచి టీడీపీ నేతలను తక్షణమే విడుదలచేయాలని డిమాండ్‌చేశారు. రుషి కొండను బోడిగుండు చేసినవారిపై ఇప్పటివరకు చర్య లు తీసుకోలేదని తెలిపారు. జగన్‌రెడ్డి అండ్ కో ఉత్త రాంధ్రలో విలువైనభూములు,సహజవనరులను లూటీ చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్‌రెడ్డి అవినీతి పై టీడీపీప్రజాస్వామ్యయుతంగా చేపట్టినపోరు బాట ను అడ్డుకోవడాన్ని ఖండించారు. టీడీపీ ఆందోళనను పోలీసులతోఅడ్డుకున్నా ప్రజాక్షేత్రంలోజగన్‌రెడ్డికి గుణ పాఠంతప్పదని పయ్యావుల కేశవ్ హెచ్చరించారు.

# రుషికొండ వద్దకు వెళుతుంటే జగన్‌రెడ్డికి ఉలుకెందుకు?

## ముందస్తు అరెస్టులే జగన్‌రెడ్డి దోపిడీకి నిదర్శనం • వైసీపీ బకాసురుల నుంచి ఉత్తరాంధ్రను రక్షించుకుంటాం

## శాసనమండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు

అమరావతి,అక్టోబరు28(చైతన్యరథం):విశాఖలో జగన్ రెడ్డి చేస్తున్న భూ దందాలకు, దౌర్జన్యాలకు నేటి టీడీపీ నేతల అరెస్టులే నిలువెత్తు సాక్ష్యమని తెలుగు దేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి లో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. రుషికొండను పరిశీలించేందుకు టీడీపీ నేతలు వెళ్తుంటే జగన్‌రెడ్డికి ఎందుకు అంత ఉలుకు అని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. అక్కడ ఏమీ తప్పు జరగకుంటే భయపడాల్సిన అవసరం ఏమిటని అడిగారు. టీడీపీ నేతల అరెస్టును ఆయన ఖండించారు. మూడు ముక్కలాటతో విశాఖను ముప్పేట దోచేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాకే సుమారు 72 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయంటేనే అక్కడ భూ దోపిడీ, అక్రమాలు, ఆక్రమణలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోందన్నారు. నిర్బంధాలతో ప్రజల హక్కుల్ని, ప్రజా పోరాటాన్ని అడ్డుకోలేరని జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలని హితవుపలికారు.రుషికొండను పరిశీలించేందుకు వెళ్తున్న టీడీపీ నేతల్ని అడ్డుకోవడానికి వందలాది మంది పోలీసుల్ని జగన్‌రెడ్డి మోహరింపజేశారని తెలిపారు.

మహిళలపై అఘాయిత్యాలను అడ్డుకోవడానికి పోలీసులను ఉపయోగించండి. మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను ఆపేందుకు ఆ స్థాయిలో పోలీసుల్ని ఉపయోగిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. జగన్‌రెడ్డి అక్రమాలను ప్రజలంతా గుర్తించారన్నారు.ఎన్ని అడ్డదారులు తొక్కినా, ఎంతగా అధికార దుర్వినియోగానికి పాల్పడి నిర్బంధాలు విధించినా ఉత్తరాంధ్రను వైసీపీ భకాసురుల నుండి రక్షించుకుంటామని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.



# మైనార్టీల ద్రోహి జగన్‌రెడ్డి

- వైసీపీ పథకాలన్నీ ఓట్ల కోసమే
- ముస్లింలకు పథకాలు నిలిపివేశారు
- వక్ఫ్ భూములు కబ్జా
- టీడీపీ ఎమ్మెల్సీ ఎన్.ఎండి. ఫరూక్



అమరావతి, అక్టోబరు 28(చైతన్యరథం): మైనార్టీల ద్రోహి జగన్‌రెడ్డి అని టీడీపీ ఎమ్మెల్సీ ఎన్.ఎండి. ఫరూక్ మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ప్రభుత్వం మైనార్టీలకు గౌరవం ఇవ్వటం లేదు. మంత్రి జోగి రమేష్ నాపై దుర్భాషలాడితే రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేసినా ఇంత వరకు జవాబు ఇవ్వలేదు. గతంలో చైర్మన్ షరీఫ్‌ను నువ్వు సాయిబుకే పుట్టావా? అంటూ ఇష్టానుసారంగా మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో మైనార్టీల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేశాం. ముస్లీంలకు ఆర్థిక పరిపుష్టి కలిగించాలని అన్న ఎన్టీఆర్ 1985లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ పెట్టారు. కానీ, నేడు దానిని నిర్వీర్యం చేశారు. మైనార్టీ రెసిడెన్షియల్స్ స్కూల్స్ ఏమయ్యాయి? పేద ముస్లిం ఆడపిల్లలకు దుల్హన్ పథకాన్ని అమలు చేశాం. జగన్‌రెడ్డి అధికారంలోకి వస్తే లక్ష రూపాయలు ఇస్తామన్నారు. హైకోర్టు తీర్పు ప్రకారం అక్టోబరు నెలలో అమలు చేస్తామన్నారు. కానీ, నేటికి ఒక్కరికి కూడా ఇవ్వలేదు సరికదా అనేకఆంక్షలు పెట్టి అర్హులను తగ్గించారు. ప్రతి ముస్లిం పండుగ చేసుకోవాలని రంజాన్ తోఫాను అందిస్తే, నేడు జగన్‌రెడ్డి దానిని రద్దు చేశారు. మైనార్టీలపై విచ్చల విడిగా దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంటే సీబీఐ చేత విచారణ చేయిస్తామన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి విచారణ లేదు. విదేశీ విద్యను ఎందుకు అమలు చేయడం లేదు?

### ముస్లింలకు పథకాలు నిలిపివేశారు

మతపరమైన కార్యక్రమాల కోసం మసీదులు, షాదీఖానాలు కట్టుకునే స్థోమత ముస్లింలకు లేదని, టీడీపీ ప్రభుత్వం రూ.65 కోట్లు ఖర్చు చేసింది. కానీ, నేడు జగన్ రెడ్డి అన్నింటిని నిలిపివేశారు. ముస్లీంలకు 10 శాతం టిడ్కో గృహాలు ఇవ్వాలని మేము జీవోను తెస్తే, వాటిని వైసీపీ ప్రభుత్వం రద్దుచేసింది. మసీదుల మరమ్మతుల కోసం నిధులు ఆపేశారు. ముస్లీంలకు వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా? 8 శాతం ఉన్న ముస్లీంలకు ఒక్క పదవి ఇవ్వలేదు. మీడియాకు ఎవరైనా సలహా దారు డిగా ఉంటారా? ఇప్పటికే ఇద్దరు వ్యక్తులు సలహా దారులున్నారు. ఇప్పుడు మూడో వ్యక్తిగా సినీ నటుడు అలీకి పదవి ఇచ్చారు.

గతంలో ముస్లీంల కోసం కంప్యూటర్ సెంటర్లు పెడితే, నేడు వాటన్నింటని పట్టించుకోవడం లేదు. నాడు ఉర్దూను రెండో భాషగా అమలు చేసిన చరిత్ర టీడీపీది. ఉర్దూ పాఠశాలలను ప్రారంభించి 1000 మంది ఉపాధ్యాయులను తీసుకున్నాం. అసలు ముస్లీంలకు రిజర్వేషన్‌ను తీసుకువచ్చింది టీడీపీనే కానీ, ప్రభుత్వం మారడంతో తరువాత వచ్చిన ప్రభుత్వం దానిని అమలు చేసింది. ముస్లింలకు సబ్‌ప్లాన్ అమలు చేస్తామని హామీఇచ్చి నేడు మాట తప్పి మడమ తిప్పారు.

### వక్ఫ్ భూములు కబ్జా

గుంటూరులో నారా హమారా టీడీపీ హమారా కార్యక్రమంలో గొడవలు సృష్టించిన వ్యక్తికి సలహా దారుడిగా పదవిని కట్టబెట్టారు. మైనార్టీలకు తెలుగు దేశం ప్రభుత్వం అమలు చేసిన పథకాలను జగన్‌రెడ్డి అమలు చేయాల్సి ఉంది. వక్ఫ్ భూములు ఇష్టానుసారంగా కబ్జా చేస్తున్నారు. రాజధానికి 30 వేల ఎకరాలు కాదు, 50 వేల ఎకరాలు కావాలని నాడు జగన్ రెడ్డి అసెంబ్లీలో చెప్పి, నేడు విశాఖను రాజధానిగా ఎలా అంటారు? రాయలసీమ ప్రజలకు విశాఖకు వెళ్లాలంటే సమయం, ధనం వృధా అవుతుందని ఫరూక్ తెలిపారు.

# దళితులను ఊచకోత కోస్తున్న జగన్‌రెడ్డి

**దళిత జాతి అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం**

**దుర్మార్గాలపై పోరాటానికి సాధికార కమిటీలు**

**ప్రజాక్షేత్రంలోనే తేల్చుకోవాలని నిర్ణయం**

**టిడిపి జాతీయ కార్యాలయంలో నేతల భేటీ**





(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి – అమరావతి)

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన గత 40నెలల్లోనే దళితులను ఊచకోత కోస్తూ రాక్షసానందం పొందుతున్నారని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తంచేశారు. వైసిపి ప్రభుత్వ దుర్మార్గాలపై ప్రజాక్షేత్రంలోనే తేల్చుకోవాలని, దళితుల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో దళితులపై సాగుతున్న దమనకాండపై పోరాటానికి సాధికార కమిటీలను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిడిపి ముఖ్య ఎస్సీ నేతలు శుక్రవారం సమావేశమై ఎస్సీ, ఎస్టీ సాధికార కమిటీల ఏర్పాటుపై కసరత్తు చేశారు. ఎస్సీ సాధికారత కమిటీ అధ్యక్షుల నియామకంపై పార్టీలోని దళిత నేతలంతా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సీ నేతలు మాట్లాడుతూ... టీడీపీతోనే దళిత జాతి మనుగడ, అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీలు నిలువుదోపిడీకి గురవుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ఉద్దేశించిన సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి తీవ్ర అన్యాయానికి చేశారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రతి రోజూ ఏదో ప్రాంతంలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయి. అయినా జగన్ రెడ్డి కనీసం స్పందించటం లేదు. రాష్ట్రంలో చట్టాలకు విలువలేదు. 1955 పౌర హక్కుల చట్టం, 1989 ఎస్సీ, ఎస్టీ హత్యాచారాల నిరోదక చట్టం లాంటి చట్టాలను చట్టుబండలుగా మార్చారు. మరోసారి జగన్ రెడ్డి సిఎం అయితే ఒకప్పుడు ఏపీలో దళితుల మనుగడే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులు వస్తాయి. రాజ్యాంగపరంగా దళితులకు దక్కాల్సిన హక్కులు, సంక్షేమ పథకాలు అందడం లేదు. మూడున్నరేళ్లలో జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన దుర్మార్గాలపై మరింత ఎక్కుపెట్టి ప్రజాక్షేత్రంలోనే పోరాడేందుకు సాధికార కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు నేతలు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేతలు వర్ల రామయ్య, నక్కా ఆనందబాబు, కావలి ప్రతిభా భారతి, కె.ఎస్.జవహర్, పీతల సుజాత, పరసా రత్నం, బూర్ల రామాంజనేయులు, ఎం.ఎస్. రాజు, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, తెనాలి శ్రావణ్ కుమార్, కొండ్రు మురళీ మోహన్, నల్లగట్ల స్వామిదాస్, అయితాబత్తుల ఆనందరావు, బి.ఎన్. విజయకుమార్, గూడూరి ఎరిక్షన్ బాబు, హెచ్. హేమలత, పాశిం సునీల్ కుమార్, పిల్లి మాణిక్యాలరావు, జె.డి.రాజశేఖర్, పంతగాని నరసింహప్రసాద్, కావలి గ్రీష్మ, మానుకొండ శివప్రసాద్, ఇనగంటి పెద జగదీష్, దేవతోటి నాగరాజు, దూపాటి యేశోబు, పుచ్చా విజయ కుమార్, కాశి నవీన్ కుమార్, దాసరి ఆంజనేయులు, దావ పెంచలరావు, నేదునూరి వీర్రాజు, బొడ్డుకొల్ల ప్రేమ రాజు, కోడూరు అఖిల్, పొలిమెట్ల యేసుబాబు, దశరద వాసు, పసుమర్తి ఆగయ్య రాజ్, దాసరి కోటేశ్వరరావు, టి.మునిస్వామి, సుద్దిళ్ళ సుధాకర్, మంద మురళీమోహన్, ఆకుమర్తి రామారావు, గొట్టిముక్కల కోటేశ్వరరావు, దొప్పలపూడి జ్యోతిబసు, దాసరి జయరాజు, గడ్డిపాకుల గోపినాథ్, కమినేపల్లి కదిరప్ప, తాటకూరి శ్రీకాంత్, మంద రవికుమార్, ఈడె అప్పలరావు, మేకల దాస్, ముల్లంగి వెంకటరమణ, బుల్లెదు సుశీలరావు, దేవతోటి సుందరయ్య, గోన చెన్న కేశవులు, పొడుగు కుమార్, మాడుగుల షణ్ముక్ దుర్గా ప్రసాద్, శిరంశెట్టి నాగేంధ్రరావు, తుపాకుల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జాతికే కళంకం సిఐడి సునీల్‌కుమార్!

### సునీల్ కుమార్ మానసిక స్థితి సరిగా లేదు

**మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు**



సీఐడీ సునీల్ కుమార్ మానసిక స్థితి సరిగా లేదని మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు చెప్పారు. టీడీపీ లక్ష్యంగా ఎయిమ్స్ అనేసంస్థ పెట్టి నేతలను బాధపెడుతు న్నారన్నారు. వచ్చే ప్రభుత్వం టీడీపీదేనని గుర్తుపెట్టు కోవాలని హెచ్చరించారు. టిడిపి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక సునీల్ తగిన మూల్యం చెల్లించు కుంటారన్నారు. చట్టపరంగా తమ ప్రభుత్వంలో చర్యలు ఉంటాయని చెప్పారు. నేడు దళితులపై దాడులు పెరిగిపోయాయని, జగన్ రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వాక్ స్వాతంత్ర్యాన్ని, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని హరిస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై శారీరక, మానసిక హింసకు పాల్పడుతున్నారని, నేరం చేసే వాడు కాదు, నేరం చూస్తున్నవాడు కూడా దోషేనని, తాము వస్తే మీపై కచ్చితంగా చర్యలు తీసుకుంటా మని నల్లగట్ల స్వామిదాసు హెచ్చరించారు.

### అంబేద్కర్ రాజ్యాంగానికే అవమానం

**రాష్ట్ర అధికార ప్రతినిధి ఎరిక్షన్ బాబు**

సోషల్ మీడియాలో పోస్టుల ఆధారంగా టీడీపీ కార్యకర్తలు, నాయకులకు నోటీసులు ఇవ్వకుండా కేసులు పెట్టి హింసించడం అంబేద్కర్ రాజ్యాంగానికే అవమానకరమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్సన్ బాబు చెప్పారు. సునీల్ దళిత సామాజికవర్గం నుంచి వచ్చా రని,రిజర్వేషన్ ఫలాలు అను భవిస్తున్న ఆయన అంబేద్కర్ రాసిన



రాజ్యాంగాన్ని గుర్తు చేసుకోవాలని చెప్పారు. దళి తులు తలెత్తుకుని తిరుగుతు న్నా రంటే, దానికి అంబేద్కర్ కారణమని చెప్పారు. సీఐడీ చీఫ్‌గా ఉన్న సునీల్ చిన్న చిన్న కార్యకర్తలపై తన ప్రతాపం చూపిస్తున్నారని మండిపడ్డారు.

వివేకా నందరెడ్డిని హత్యచేస్తే మీరు ఏం చేస్తున్నారని ప్రశ్ని ంచారు. అటువంటి కీలకమైన కేసులు వదిలేసి వా ట్సాప్ లలో వచ్చిన వాటిపై కేసులు పెట్టే పరిస్థితికి దిగజారారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కోడికత్తి కేసు నిందితుడి తల్లి జగన్‌రెడ్డిని కలవడానికి వస్తే పట్టించుకోకపోగా, కేసు విషయంలో ఎలాంటి చర్యలు లేవన్నారు. మీ చర్యలను ఒక్కసారి పునపరిశీలించుకోవాలని ఎరిక్సన్ బాబు సలహా ఇచ్చారు.

# దళిత జాతికే కళంకం సిఐడి సునీల్‌కుమార్!

## నిప్పులు చెరిగిన టిడిపి ఎస్సీ నేతలు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తొత్తుగా మారిన ఎపి సిఐడి చీఫ్ సునీల్ కుమార్ దళిత వ్యవహారశైలి దళితజాతికే కళంకమని తెలుగుదేశంపార్టీ ఎస్సీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టిడిపి జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం టిడిపి సీనియర్ దళిత నేతలు విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షపార్టీ నేతలు, కేడర్ టార్గెట్‌గా ఎపి సిఐడి సునీల్ కుమార్ సాగిస్తున్న దమనకాండను తూర్పార బట్టారు. ఒక సీనియర్ ఐఎఎస్ అధికారి నన్న విషయం మర్చిపోయి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి సునీల్‌కుమార్ ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. ఆత్మాభిమానాన్ని ముఖ్యమంత్రికి తాకట్టుపెట్టి విలువలకు తిలోదకాలిచ్చారంటూ నిప్పులు చెరిగారు. సునీల్‌కుమార్ తీరు మార్చుకోకపోతే రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. టిడిపి సీనియర్ నేతలు ఎవరేమన్నారో వారి మాటల్లోనే...!

### జగన్ రెడ్డికి ఊడిగం చేస్తున్న సునీల్ కుమార్

**టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు**



ఏపీ సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్ జగన్‌రెడ్డికి ఊడిగం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు మండిపడ్డారు. మొత్తం సీఐడీ వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నాడు. సోషల్ మీడియా వేదికగా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై టీడీపీ నేతలు ప్రశ్నిస్తే అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి వేధించి కస్టడీలో చిత్రహింసలు పెడుతున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు పెట్టమని మీకు చంద్రబాబు, లోకేష్, అచ్చెన్నల్లో ఎవరు చెప్పారంటూ అర్ధరాత్రి వరకూ హింసి స్తున్నారు. దళితులు తలదించుకునేలా సునీల్‌కుమార్ వ్యవహారశైలి ఉంది. ముఖ్యమంత్రికి భజన చేయమని మీకు ఐపిఎస్ ట్రైనింగ్ చేశారా? రాష్ట్రంలో దళితుడలపై, మహిళలపై దాడులు జరుగుతుంటే స్పందించని సునీల్‌కుమార్, కేవలం జగన్, ఆయన కుటుంబంపై పోస్టులు పెడితే మాత్రం రాక్షసంగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ నాయకులు పార్టీలో పనిచేయకుండా బెదిరించడం సరికాదు. నిజంగా ఐపీసీ అధికారి ఐతే దళితుల దాడులపై ఎందుకు స్పందించడంలేదు? వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై టీడీపీ నేతలు రాష్ట్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో నాలుగైదు వేలకు పైగా ఫిర్యాదు చేసినా ఒక్క దానిపై నైనా స్పందించారా? అని ప్రశ్నించారు.

### దళితజాతి పరువు తీస్తున్నారు

**మాజీ మంత్రి పీతల సుజాత**



ఎమ్మెల్యే టికెట్ కోసం సీఐడీచీఫ్ సునీల్‌కుమార్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఊడిగం చేస్తూ దళితజాతి పరువు తీస్తున్నాడని మాజీమంత్రి పీతల సుజాత మండి పడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడవలసిన పోలీసు వ్యవస్తే అడ్డదారులు తొక్కుతోంది. ప్రజలను రక్షిం చాల్సిన పోలీసులే భక్షకులుగా తయారయ్యారు. అన్యా యంగా ప్రతిపక్షాల నేతలు, కార్యకర్తలను కేసుల్లో ఇరికిస్తున్నారు. వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలు అవంలంబిస్తోంది. ప్రశ్నిస్తున్న టీడీపీ నాయకులను టార్గెట్ చేశారు. దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. సీఐడీ శాఖని చీఫ్ మినిష్టర్ డిపార్టుమెంట్‌గా చేసేశారు. ధర్మపీఠం లాంటి సీఐడీ డిపార్టుమెంటును నిర్వీర్యం చేశారు. ఆశాఖను దిగజార్చారు. సునీల్‌కుమార్ వచ్చాక సీఐడీ డిపార్టుమెంటు దారుణమైన పరిస్థితుల్లో ఉంది. ఆయన స్వార్థ ప్రయోజనాల కోసం వృత్తిధర్మాన్ని తాకట్టుపెడుతున్నారు. సీఎం చెప్పిన పనులు చేస్తూ టీడీపీ వారిని లక్ష్యంగా చేసుకున్నారు. ఐసీఎస్ అధికారిగా రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడాల్సిన బాధ్యత సునీల్ కుమార్ పై ఉంది. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉంది.

### ప్రతిపక్షాలపై సునీల్ ఫ్రస్టేషన్: ప్రతిభా భారతి

**శాసనసభ మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతి**



సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్ తన వ్యక్తిగత ఫ్రెస్టేషన్‌ని ప్రతిపక్షపార్టీపై రుద్దుతున్నారని తెలుగుదేశంపార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, శాసనసభ మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతి దుయ్యబట్టారు. తెలుగుదేశం కార్యకర్తల ఇళ్లకు అర్ధరాత్రి వెళ్లి ఇబ్బంది పెడుతున్నారు. ఒక్కొక్కరిని అరెస్టు చేస్తున్నారు. వైసీపీ నాయకులు పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ఇది ఎంతవరకు సబబు? ముఖ్యమంత్రికి అనుకూలంగా లేకపోతే వేధింపులు తప్పడంలేదు. ఎమ్మెల్యే సీటు కోసం జగన్ రెడ్డికి ఊడిగం చేస్తున్నారు. సునీల్ అనేక దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. టీడీపీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారు. దురాగతాలు జరగకుండా చూడాల్సిన పోలీసు వ్యవస్థే అమాయకులను ఇబ్బందిపెడుతోంది. తెలుగుదేశం కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలనే ఎజెండాతో నడుస్తున్నారు. ఈ పద్ధతి మానుకోవాలి. సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్ ఎమ్మెల్యే, ఎంపీ సీటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. జగన్‌రెడ్డికి ఊడిగం చేయడంలో నిమగ్నమయ్యారు. సీఐడీ సునీల్ దళిత జాతి పరువు తీస్తున్నారని ప్రతిభా భారతి మండిపడ్డారు.

### జగన్ రెడ్డి కళ్లలో ఆనందం చూసేందుకే

**మాజీ మంత్రి కేఎస్ జవహర్**



ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కళ్లల్లో ఆనందంచూసేందుకే సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్ ఆరాటపడుతున్నారని మాజీ మంత్రి కేఎస్ జవహర్ దుయ్యబట్టారు. ప్రతిపక్షనేతలను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ పగ, ప్రతికారానికికూడా దిగుతున్నారన్నారు. సీఐడీ సునీల్‌కుమార్ జగన్‌కు తొత్తుగా మారారు. ఎంపీ పదవి కోసం జగన్‌ను సంతృప్తి పరుస్తున్నారు. జగన్‌ను సంతృప్తి పరిస్తే ఎంపీ అవ్వచ్చనుకుంటున్నారు. జగన్ మెప్పు పొంది తానుఅనుకున్నది సాధించుకునేందుకే తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను హింసకు గురిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్య కర్తలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. నేరాలను నియంత్రించవలసి వ్యక్తి నేరాలకు పాల్పడుతున్నాడు. కంచే చేను మేస్తున్న చందంగా సునీల్ కుమార్ వ్యవహారశైలి ఉంది. అంబేద్కరిస్టు మసుగులో గతంలో పెట్టిన ఎయిమ్స్ అనే సంస్థ ద్వారా రాజకీయ లబ్ధి పొందడానికి తాపత్రయ పడుతున్నారు. ఏదైనా కేసులో ఎఫ్ఐఆర్‌ని ఫాలో అవడంలేదు. హైకోర్టు, సుప్రీం కోర్టు అనేక సందర్భాల్లో 41ఏ నోటీసు ఇవ్వమని చెప్పినప్పటికీ తుంగలో తొక్కారు. ఆయన అమలాపురంలో పోటీచేస్తే రాజకీయంగా సమాధానం చెబుతాం.

### సునీల్ మూల్యం చెల్లించక తప్పదు

**మాజీ మంత్రి పరసా రత్నం**



ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆడమన్నట్లు ఆడుతున్న సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ భవిష్యత్తులో మూల్యం చెల్లించక తప్పదని మాజీమంత్రి పరసారత్నం అన్నారు. రాష్ట్రంలో దళితులకు దారుణమైన అవమానం జరుగుతోంది. సునీల్‌కుమార్ వ్యవహారశైలితో దళితులను ఘోరంగా అవమానిస్తున్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని సునీల్ కుమార్ గుర్తించాలి. ఎప్పుడూ అమావాస్య రోజులే ఉండవు. పౌర్ణమి కూడా వస్తుంది. ఆ వెలుగులో జగన్ రెడ్డి చీకట్లోకి వెళ్లిపోవడం ఖాయం. సునీల్ కుమార్ వ్యక్తిగత ఇబ్బందులను ప్రజలపై రుద్దడమేంటి? టీడీపీ కార్యకర్తలను ముఖ్యంగా దళితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సునీల్ కుమార్ అరాచకాలకు మా ప్రభుత్వం వచ్చాక మూల్యం చెల్లించుకోక తప్పదని పరసా రత్నం హెచ్చరించారు.

### రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారు

**మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**



అంబేద్కర్ రాజ్యాంగాన్ని, పక్కనపడేస్తూ సొంత రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్‌రెడ్డి అమలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మండిపడ్డారు. ఐపీఎస్ చదివి, అంబేద్కర్ అంటే ఇష్టం అని చెప్పుకునే సీఐడీ సునీల్ కుమార్ జగన్ రెడ్డి ఆలోచనలు అమలు చేస్తున్నారన్నారు. యావత్ దళిత జాతి సిగ్గుపడేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మీ విధానాలు మార్చుకోవాలని హితవు పలికారు. మీపై వస్తున్న ఆరోపణలు చూసి దళితులగా తాము బాధపడుతున్నామని చెప్పారు. ఐదేళ్ల పాటు ఉండే జగన్ రెడ్డి కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కించపరచడం ఎంతమాత్రం తగదన్నారు. మీ చర్యలను మేం ఖండిస్తున్నామని చెప్పారు. సీఐడీ అంటే పెద్దపెద్ద నేరాలు చేసిన వారిని విచారించాలన్నారు. ప్రజాస్వామ్యం కోసం పనిచేస్తున్న సోషల్ మీడియాలో పోస్టుల పట్ల ఎందుకు చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు .

(మిగతా వివరాలు 7వ పేజీలో)

# చిన్నారి కిడ్నీ మార్పిడికి యుఎస్ఏ టిడిపి అండ

## లోకేష్ చేతులమీదుగా రూ.15లక్షల ఆర్థికసాయం



మంగళగిరి(చైతన్యరథం) అక్టోబర్ 28: ఆపదలో వున్న వారిని ఆదుకోవడంలో తెలుగుదేశంపార్టీ ఎల్లప్పుడూ ముందు ఉంటుంది.ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ అండగా నిలిచింది. టిడిపి కుటుంబ సభ్యులకు ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ అండగా నిలుస్తూ భరోసా ఇస్తోంది. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యుడు గాజుల మురళీకృష్ణ కుమార్తె కిడ్నీ మార్పిడి చికిత్స చేయాలని వైద్యులు సూచించారు. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచనల మేరకు చిన్నారి లాస్య వైద్యానికి కోమటి జయరామ్ ఆధ్వర్యంలో ఎన్ ఆర్ఐ సభ్యుల సహాయ సహకారా లతో 15 లక్షల రూపాయలు సమీక రించారు. ఉండవల్లిలోని నివాసం లో శుక్రవారం 15 లక్షల చెక్కుని పాప తండ్రి మురళీ కృష్ణకి టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ అందజేశారు. తెలుగుదేశం కుటుంబ సభ్యులకు అండగా నిలిచి న ఎన్ఆర్ఐ యూఎస్ బృందాన్ని ఈ సందర్భంగా లోకేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ టిడిపి ఇంఛార్జ్, సీనియర్ నేత మండలి బుద్ధ ప్రసాద్‌తో పాటు, నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అనకొండల బండారం బయట పెట్టేందుకే టీడీపీ పోరుబాట

- ఉత్తరాంధ్రకు అండగా నిలుస్తాం
- మహిళలను నిర్బంధించడం అరాచకత్వానికి నిదర్శనం
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



అమరావతి, అక్టోబరు 28(చైతన్యరథం): ఉత్తరాంధ్రలో వైసీపీ దోపిడీపై టీడీపీ పోరుబాటను ప్రభుత్వం అడ్డుకోవడాన్ని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఖండించారు. కొండలను సైతం మింగుతున్న వైసీపీ అనకొండల బండారం బయట పెట్టేందుకే తమ నేతలు పోరుబాట పట్టారని శుక్రవారం ఆయన ట్వీట్ చేశారు. మహిళా నేతలను సైతం నిర్బంధించడం పాలకుల అరాచకత్వానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో ప్రభుత్వ భూములు, ప్రజల ఆస్తులను దోచుకున్నందునే టీడీపీ పోరుబాటపై ప్రభుత్వం భయపడుతోందన్నారు. ఎవరు ఎంతగా అడ్డుకున్నా 'సేవ్ ఉత్తరాంధ్ర' నినాదం ఆగదని పేర్కొన్నారు. రుషికొండ విధ్వంసం, దసపల్లా భూముల దోపిడీలు, ఆస్తుల ఆక్రమణలు, గంజాయి సాగు-అమ్మకాలు,అక్రమ మైనింగ్‌పై వైసీపీ దారుణాలను ప్రజల ముందు ఉంచి తీరుతామని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రకు అండగా నిలుస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# ఉత్తరాంధ్రలో జరిగింది జగన్ రెడ్డి మార్కు దోపిడీ!

### టిడిపి యువనేత లోకేష్

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 28: ఉత్తరాంధ్రలో జరిగింది జగన్ రెడ్డి మార్క్ దోపిడీ అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విశాఖలో జరిగింది అసలైన ఇన్ సైడర్ ట్రేడింగ్. అధికారంలోకి వచ్చిన 40నెలల్లో ఉత్తరాంధ్రలో కనీసం 10 పైసలు అభివృద్ధి చేసినా ఈ రోజు టిడిపి నేతల ఇంటి ముందు కాపలా కాసే ఖర్మ పట్టేదికాదు. అభివృద్ధి చేసి ఉంటే సినిమా హాల్ కి వెళ్లి ఒక మహిళా నేతను అరెస్ట్ చెయ్యాల్సిన దుస్థితి వచ్చేది కాదుగా ప్యాలెస్ పిల్లి అంటూ లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోంది

### టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



అమరావతి, అక్టోబరు 28(చైతన్యరథం): రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోందని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాకు ఒక వీడియో విడుదల చేశారు. ఆయన మాటలు యథాతథంగా... రాష్ట్రంలో పౌరుల ప్రాథమిక హక్కులను పోలీసులు హరిస్తున్నారు. చట్టాలను తమ చేతుల్లోకి తీసుకొని ప్రజలను ఇబ్బం దులు పెడుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వెలుగులోకి తేవడానికి తెలుగుదేశం పార్టీ ప్రయత్నిస్తుంటే, దాన్ని పోలీసు వ్యవస్థ అడ్డుకుంటోంది. ఉత్తరాంధ్రలో భూ కబ్జాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. విశాఖలో భూ దోపిడీ విచ్చలవిడిగా జరుగుతోంది. రుషికొండలో పర్యావరణానికి భంగం కలిగేలా తవ్వకాలు జరుగుతున్నాయి. వైసీపీ నాయకులు దోపిడీ దొంగల్లా తయారయ్యారు. టీడీపీ నాయకులు వీటన్నింటిని వెలుగులోకి తేవడానికి ప్రయత్నిస్తుంటే బయటికి రాకుండా నియంత్రిస్తున్నారు. హైకోర్టు చెప్పినప్పటికి బేఖాతరు చేస్తున్నారు. తెలుగుదేశం నాయకులను అక్కడికి వెళ్లకుండా చేస్తున్నారు. దస్ పల్లా భూములను కబ్జా చేశారు. విశాఖ భూములు కబ్జా వ్యవహారాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. ధర్మాన ప్రసాద్ అసైన్డ్ ల్యాండ్ భూములను దోపిడీ చేస్తున్నారు.వీటన్నింటిని వెలుగులోకి రాకుండా చేయ డానికి ప్రజాపక్షాన వాస్తవాలను బయటికి తేవడానికి తెలుగుదేశం నాయకులు వెళ్తుంటే రెండు రోజుల నుంచి వారిని గృహ నిర్బంధాలు చేయడం అక్రమం, అన్యాయం అని బుచ్చియ్య చౌదరి చెప్పారు.

### దోపిడీ బయటపడుతుందనే

# టీడీపీ నేతల అడ్డగింత

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, అక్టోబరు 28(చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అండ్ కో ఉత్తరాంధ్రను అడ్డంగా దోచుకుంటున్న వ్యవహారాలు బయటపడతాయనే టీడీపీ తలపెట్టిన పోరుబాట కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఉత్తరాంధ్ర సమస్యలపై తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తరాంధ్ర పోరుబాటకు బయలుదేరుతున్న టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, గౌతు శిరీష వంటి నేతలను నిర్బంధించడాన్ని బట్టి చూస్తే జగన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైనట్లు స్పష్టమవుతోందన్నారు. ఉత్తరాంధ్రలో జే-గ్యాంగ్ దోపిడీ బండారాన్ని బయటపెట్టేందుకు బయలుదేరిన టీడీపీ నేతలను అడ్డుకోవడం అప్రజాస్వామికంగా పేర్కొన్నారు. ప్రశ్నించే గళాలను జగన్‌రెడ్డి పోలీసులతో అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర సమస్యలపై పోరుబాటను విజయవంతం చేయాల్సిందిగా తెలుగుదేశంపార్టీ శ్రేణులకు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# టిడిపి పోరుబాటపై జగన్ రెడ్డి ఉక్కుపాదం

- విశాఖలో వందలాది పోలీసుల మొహరింపు
- టీడీపీ పోరుబాటను అడ్డకున్న పోలీసులు... అదుపులో పలువురు నేతలు, కార్యకర్తలు
- రిషికొండ వద్దకు వెళ్లకుండా ఎక్కడికక్కడ అరెస్టులు
- ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి విశాఖ వచ్చే మార్గాల్లో తనిఖీలు
- పోలీసువైఖరికి నిరసనగా వెంకన్న దీక్ష



విశాఖ (చైతన్యరథం), అక్టోబర్ 28: ఉత్తరాంధ్ర సమస్యలు, రుషికొండలో తవ్వకాలు, అక్రమ కట్టడాలు, దసపల్లా భూములు, పేదల స్థలాల అక్రమణ తదితర అంశాలపై టీడీపీ శుక్రవారం నుంచి ఆరు చోట్ల ఆందోళనలకు శ్రీకారం చుట్టింది. టీడీపీ నాయకులు చేపట్టిన పోరుబాట కార్యక్రమంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. కార్యక్రమ్యాన్ని అడ్డుకునేందుకు పోలీసులు విశ్వప్రయత్నం చేశారు. నగరాన్ని మొత్తం పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తెలుగుదేశం నేతలను ఎక్కడికక్కడ అరెస్టులు, గృహనిర్బంధాలు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న పార్టీ నేతలను సైతం రహదారులపైనే అడ్డుకున్నారు. ఎండాడ కూడలిలోనూ భారీగా పోలీసులను మోహరించారు. తగరపువలస జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. విద్యార్థులు, ఉద్యోగులను కూడా అనుమతించడం లేదు. ఫలితంగా భీమిలి బీచ్ రోడ్ గ్రామాల నుంచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. భీమిలి నుంచి విశాఖకు వచ్చేవారిని కూడా పోలీసులు అడ్డుకున్నారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి వచ్చే టీడీపీ నేతలు విశాఖ తరలిరాకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. పలువురు నేతలను అరెస్టు చేసి వాహనాల్లో ఎక్కించి స్టేషన్ కు తరలించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ రామారావు, పల్లా శ్రీనివాస్, కూన రవికుమార్ లతో పాటు పలువురి నేతలను అరెస్ట్ చేశారు. మరికొంత మంది టీడీపీ నేతలను పార్టీ కార్యాలయం వద్దే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో టీడీపీ నేతలు, పోలీసుల మధ్య కాసేపు వాగ్వాదం, తోపులాట జరిగింది. పలువురు తెదేపా కార్పొరేటర్లను గృహ నిర్బంధంలో ఉంచారు. తెలుగుదేశం నాయకుడు బండారు అప్పలనాయుడును పోలీసులు స్టేషన్కు తరలించారు. మేనత్త ఆస్పత్రిలో ఉందని చెప్పినా వినకుండా తీసుకెళ్లారు. మరో వైపు నగరంలో పోలీసుల ఆంక్షలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ తీరుతో టీడీపీ నేతలు, సామాన్య ప్రజలు మండిపడ్డారు.

### థియేటర్కు వెళ్లినా వదలని పోలీసులు

తెలుగు మహిళా అధ్యక్షురాలు అనితను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం రాత్రి తన కుటుంబసభ్యులతో సినిమా థియేటర్కు వెళ్లినా పోలీసులు ఆంక్షలు తప్పలేదు. ఆమెను అరెస్ట్ చేసేందుకు పోలీసులు థియేటర్ వద్దకు వచ్చారు. శుక్రవారం ఉదయం విశాఖలో అనిత ఇంటికి వెళ్లిన పోలీసులు.. బయటకు వెళ్లకుండా అడ్డుకుని అరెస్ట్ చేశారు. పార్టీ కార్యాలయానికి వెళ్తున్న తమను అడ్డుకోవద్దని అనిత కోరారు. పోలీసులు అడ్డుకోవడంతో వాహనం దిగి నడుచుకుంటూ బయల్దేరిన అనితను కొద్దిదూరం అనుసరించిన పోలీసులు.. ఆ తర్వాత బలవంతంగా అరెస్ట్ చేశారు. పోలీసుల తీరుపై అనిత తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.

### గృహ నిర్బంధంలో గుమ్మడి సంధ్యారాణి, కళా వెంక్రటావు

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో రిషికొండ కార్యక్రమానికి వెళ్లకుండా పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు, పాచిపెంట మండలాల్లోని టీడీపీ నేతలను పోలీసులు నిర్బంధించారు.

దీనిపై టీడీపీ పొలిట్ బ్యూర్ సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. తమను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లడానికి కారణం చెప్పాలంటూ డిమాండ్ చేశారు. రాజాంలో మాజీ మంత్రి కళ వెంకటరావును గృహ నిర్బంధం చేశారు. ఉదయం 5గంటల నుంచే రాజాంలో అయన నివాసాన్ని పోలీసులు చుట్టుముట్టారు. కళా వెంక్రటావు ఇంటి వద్దకు చేరుకున్న తెదేపా నాయకులు.. పోలీసుల తీరుకు నిరసనగా ఆందోళన చేపట్టారు.

### రుషికొండని బోడికొండగా మార్చడం పర్యావరణాన్ని దెబ్బతీయడం కాదా?: అయ్యన్నపాత్రుడు

వైసీపీ ప్రభుత్వంపై మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ... "ప్రభుత్వమే తప్పు చేస్తే ఎలా?. పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా నిర్మాణాలు చేపట్టడం దారుణం..". ఈ మాటలు నావి కాదు ప్రజా వేదిక కూల్చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ జగన్ రెడ్డి గారు పలికిన నీతి వ్యాఖ్యలు. మరి అదే నీతి రుషికొండ విషయంలో వర్తించదా?. పచ్చని రుషికొండని బోడికొండగా మార్చడం పర్యావరణాన్ని దెబ్బతీయడం కాదా?. జగన్ రెడ్డి కోసం అక్కడ నిర్మాణాలు చేపట్టడం తప్పు కాదా?" అంటూ అయ్యన్నపాత్రుడు ట్విట్టర్‌లో ప్రశ్నలు కురిపించారు.






"ప్రజాస్వామ్య వ్యవస్థలో
ప్రజలే సర్వానికీ అధినేతలు"
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : 31 బీసీ కులాలను
ఓబీసీలో చేర్చి రిజర్వేషన్
115
98% హామీల అమలు అంటే ఇదేనా?
వెనుకబడిన వర్గాల సర్వతోముఖాభివృద్ధి సాధనే లక్ష్యంగా
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
మూడున్నరేళ్లలో కొత్తగా రిజర్వేషన్లు లేవు... స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్‌ను 23%కే పరిమితం
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# మహాపురుషుడి మైలురాళ్లు



## అనితరసాధ్యుడు

ఇందిరాగాంధీ మరణానంతరం జరిగిన
1984 ఎన్నికలో దేశం మొత్తం కాంగ్రెస్
పవనాలు వీచినా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం
అన్నగారి సారధ్యంలో తెలుగుదేశం పార్టీ
35 లోక్‌సభ స్థానాలు కైవశం చేసుకొని
పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష పాత్ర నిర్వహించింది.
ఒక ప్రాంతీయ పార్టీ పార్లమెంట్‌లో
ప్రధాన ప్రతిపక్ష పాత్ర నిర్వహించడం చరిత్రలో
ఇప్పటి వరకు ఇతరులకి సాధ్యంకాని అపూర్వ విజయం
అది ఒక్క అన్నగారికే సాధ్యం.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

ముఖ్యమంత్రి
యువనేస్తం

## ఎన్‌టిఆర్ నిరుద్యోగభృతి

నిరుద్యోగులకు విద్యార్హతను బట్టి
రూ.1,000 నుంచి రూ.2,000
వరకు ఆర్థిక సాయం 2018లో
తొలిసారి అందించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

